



# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 22, జూన్ 2023 | 16 పేజీలు


## బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించి..

# మా బహిరంగ సభ

### రెండు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరికపై అధికారిక ప్రకటన

### ఖమ్మం నడిబొడ్డునే చేరిక ఉంటుంది

### రేవంత్‌రెడ్డితో మీట్ తర్వాత విలేకర్లతో పొంగులేటి



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించి ఖమ్మంలో తమ బహిరంగ సభ ఉండబోతుందని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలో తన అభిమానులు, ప్రజల సమక్షంలో పార్టీలో చేరతానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డితో భేటీ అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పార్టీలో చేరికలపై మూడునాలుగు రోజుల్లో తమ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎందుకు బయటకు వచ్చామనేది అనేక వేదికలపై ప్రకటించినట్లు తెలిపారు.



2 లో..



16లో...

### కలెక్టర్‌కు జాయినింగ్ రిపోర్టును అందజేసిన డీటీ

ఫారెస్టు రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు భార్య బండి భాగ్యలక్ష్మీని నాయబ్ తహసీల్దార్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉత్తర్వులు



# లక్ష కొర్రీలు

### మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్న లబ్దిదారులు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :

మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉంది బిసిల పరిస్థితి. ఏ ప్రభుత్వం ద్వారా అందని ఆర్థిక సహాయం ఈ ప్రభుత్వం ద్వారా అందుతుందిలే అనుకున్న బిసి సామాజిక వర్గాల ప్రజలకు ఆదిలోనే అంతరాలు మొదలయ్యాయి. ఈ నెల 6 వ తేదీనుండి 15 కులాల బిసి వర్గాల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటన చేసింది. అందరి బిసిలలో

2లో...




## బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించి మా బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ వస్తే తమ బతుకులు మారతాయని తెలంగాణ ప్రజలు ఆశించారని, కానీ ప్రజల కలలు కల్లలుగానే మిగిలిపోయాయన్నారు. సుదీర్ఘంగా ఆలోచించిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటాం అని చెప్పామని, ఈ క్రమంలో 24న లేదా 25న తమ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. వచ్చే నెల మొదటి వారంలో పార్టీలో జాయినింగ్ ఉంటుందన్నారు. ఢిల్లీలోనో, హైదరాబాద్‌లోనో జాయిన్ అవ్వనని ఖమ్మం నడిబొడ్డులోనే పార్టీలో చేరుతానని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మూడు జనరల్ స్థానాల్లో ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

## 'లక్ష' కొర్రీలు

(మొదటి పేజీ తరువాయి..)

వెలుగులు వస్తాయనుకున్నంత సేపుకూడా ఆనందం లేకపాయే. అడుగడుగునా అవాంతరాలే ఎదురవుతున్నాయని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9 వ తేదీన ముఖ్యమంత్రి లాంచనంగా బిసిలకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అదే రోజున మండల కేంద్రాలలో సంక్షేమ కార్యక్రమాల పండుగను జరిపి హఠాత్తుగా అట్టి సభావేదికలపై మండల స్థాయి అధికారులు కొందరి పేర్లను లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి ఎంపిక చేశారు. పంపిణీ చేశారు. ఇదేమిటా...? అని అక్కడికి వచ్చిన కొందరు బిసిలకు విషయం అర్థం కాలేదు. నియోజక వర్గ స్థాయిలో మండలానికి ఇద్దరి చొప్పున బిసిలను ఎంపిక చేసి పలువురికి లక్ష ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు కొందరి అధికారుల జవాబు. మరికొందరికైతే అసలు విషయమే తెలియదు సుమీ. సర్లే అనుకొని కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలకోసం మీసేవా కేంద్రాల వద్దకు వెళితే అక్కడ సర్వర్ డౌన్ అంటూ మరికొన్ని రోజులు పడిగాపులు. మండుటెండల్లో సైతం నిరుపేద బిసి వర్గాలకు చెందిన మహిళలు, నిరక్ష రాస్యులు, కులవృత్తి దారులు ఇలా ఒక్కరేమిటీ అనేకమంది మీ సేవా కేంద్రాల వద్ద బారులుతీరారు. ఇంతలోనే విద్యుత్ కి అంతరాయాలు, అన్నింటిని అధిగమించి కుల, ఆదాయ దృవీకరణ పత్రాలను ఆన్‌లైన్ చేసిన తర్వాత తహశీల్దార్ కార్యాలయానికి వెళితే అక్కడ కూడా ఇదే సమస్య. డిజిటల్ సైన్ చేసి దరఖాస్తులు అప్‌లోడ్ చేయడానికి సర్వర్ లు పనిచేయవు, రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలంటే లక్షల్లో దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి సర్వర్ స్పీడ్ సరిపడక టెక్నికల్ ఇబ్బందులు అనేకం ఎదుర్కొన్నారు. ఇదంతా స్థానికంగా ఉన్న కొందరి పరిస్థితి. ఇదే పరిస్థితి పక్కన ఉన్న ఏజెన్సీ గ్రామాల ప్రజలకు ఎండల్లో చుక్కలు కనిపించాయి. రాత్రి సమయంలో కూడా మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు పడుతూ దరఖాస్తులు పెట్టాల్సిన పరిస్థితి ఎదురైందంటే పరిస్థితి ఒక్కసారి అర్థం చేసుకోవచ్చు. అదృష్ట వశాత్తు మీ సేవా కేంద్రాలలో ధరలు పెంచలేదు పాపం. అప్పటికి అరకొర అర్జంట్ అన్నవారికి దొడ్డిదారిలో కొన్ని పనులు జరిగినా, అది పెద్దగా పట్టింపులేని విషయంగా బిసిలు భావిస్తున్నారు.

**అధికారులకు నో క్లారిటీ :**

ఆన్‌లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను గతంలో మండల అభివృద్ధి అధికారికి లబ్దిదారులు స్వయంగా అందించేవారు. ప్రస్తుతం బిసి లకు లక్ష రుణాలను ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ లో నమోదు చేసుకోమన్నారే తప్ప, ఆన్‌లైన్ చేసిన దరఖాస్తు తో పాటుగా సంబందిత ఆధారాల జిరాక్స్‌లతో నేరుగా యంపిడివో కార్యాలయంలో అందించాలని ఎవ్వరూ, ఎక్కడా తెలపలేదు. కానీ ఎక్కువ శాతం మంది మాత్రం ఆన్ లైన్ చేసిన తర్వాత మరలా యంపిడివో కార్యాలయంలో కూడా అందజేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. వాటిని స్వీకరించమని గానీ, లేదా వాటిని పరిశీలన చేయాలని గానీ, లేదా వాటిని పై అదికారులకు ఫార్వర్డ్ చేయమని గానీ ఆదేశాలు ఏమీ లేవని అధికారులు చెబుతున్న మాట. అందరూ ఇస్తున్నారు కదా... మరెవరైనా ఇవ్వకపోతే తనకు ఆర్థిక సహాయం అందదేమో అనుకొని తీరా యంపిడివో కార్యాలయానికి వెళ్ళిన వారికి అతి సున్నితంగా " ఎందుకండీ ,అవి మాకు... నాలుక గీసుకోవడానికి కూడా పనికి రావని " సమాధానం వస్తుంది. దీంతో అమాయకులైన బిసిలకు ఏమిచేయాలో తెలియని పరిస్థితి. ఇచ్చేది దేవుడైనా , చేతిలో పెట్టేది పూజారేగా అన్నట్లుంది.

**ఎవరు అర్హులు :**

లక్ష ఆర్థిక సహాయానికి ఎవరు ధరఖాస్తు చేయాలి...? ఎవరు చేయకూడదు....? అనే విషయాన్ని కూడా సమగ్రంగా ఎక్కడా బహిరంగంగా వివరించలేదు. చేతి వృత్తి దారులు, కులవృత్తిదారులకు అనే మాట మాత్రమే తెలియజేస్తున్నారు. నాటి రోజుల్లో కులవృత్తులకు ఆధరణ ఉండేది. కానీ నేటి ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా అదే కులవృత్తిని నమ్ముకొని జీవితం సాగించాలంటే ,ఆర్థిక భారం వెంటాడుతుంది. పెరుగుతున్న టెక్నాలజీతో పాటుగా ఆర్థిక వనరులు వచ్చే చేతివృత్తులను బిసిలు అలవర్చుకున్నారు. ఇక్కడ కుల వృత్తి వేరు, చేతి వృత్తి వేరు అనే విషయాన్ని అధికారులు గమనిస్తారా ...? లేదా... అనే విషయాన్ని ఒక్కసారి ఆలోచించక తప్పదుమరి.



## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ధి ఉత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వివిధ ప్రజా కార్యక్రమాలను, సాం స్కృతిక కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 5 గంటలకు ప్రచార రథంతో నగర ప్రదక్షణ ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రచార రథంతో దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్. రమాదేవి అర్చక స్వాముల వేదమంత్రాల నడుమ కొబ్బరికాయ కొట్టి ప్రచార రథ యాత్ర ప్రారంబించారు. ఉదయం 8.30 నిమిషాలకు దేవస్థానంలో అర్చకస్వాములు వేదపారాయణం కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారికి సువర్ణ పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానంకు వివిధ రూపాల్లో విరాళాలు సమర్పించి ఆలయ అభివృద్ధిలో భాగమైన దాతలను దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవి పిలిపించి శాలువాతో సత్కరించారు. దాతలను వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఉదయం 11 గంటలకు యాదశాలలో అర్చకస్వాములు అమరవాది మురళీకృష్ణ మాచార్య శ్రీకాంత్ ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఆర్డీవో రత్నకళ్యాణి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వీరికి కోలాట నృత్యకళాకారులు కోలాటాల నడుమ ఘనస్వాగతం పలికారు. అనంతరం వేదిక పై ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అదేవిధంగా సాం స్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులు నివేదించారు.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మద్ది నియామకం

ఖమ్మం, ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ కాంగ్రెసన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో మరల ఈ బాధ్యతలు అప్పగించిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు రేణుకాచౌదరి, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, టీపీసీసీ ఇంచార్జ్ మాణిక్‌రావు టాకరేలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు 2023 ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెసళ్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. మద్ది నియామకం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహణపై రాజకీయ నాయకులు అవగాహన కలిగి ఉండాలి

కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహణపై రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కలిగి ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాలో మొదటి విడతగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. దీంతో జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. వారు నమోనా ఓటింగ్ నిర్వహణలో పాల్గొన్న సందర్భంగా వారితో ముఖాముఖి మాట్లాడారు. ఇందులో నమూనా ఓటింగ్ లో ఏ పార్టీకి కానీ గుర్తుకు కానీ ఓటు వేస్తున్నారో అదే గుర్తు సింబల్ వీవీ ప్యాడ్‌లో ప్రింట్ అవుతుందా లేదా వారితో మాట్లాడి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు మేము ఏ గురునతకు అయితే ఓట్లు వేస్తున్నామో ఆ గుర్తు ప్రింట్ అవుతుందని, ఇందులో ఎటువంటి సందేహాలు లేవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి దురిశెట్టి అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

# నిత్య జీవితంలో యోగా ఎంతో అవసరం



### జెడ్పి సీఈఓ ఇంజం అప్పారావు అరవింద యోగా కేంద్రంలో అట్టహాసంగా యోగా వేడుకలు

ఖమ్మం, జూన్ 21, ప్రభాతవార్త:

మానవుడి జీవితంలో ఆరోగ్యంగా ఉండటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, అటువంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని, మనిషి జీవితంలో యోగా ఎంతో అవసరమని జెడ్పి సీఈఓ ఇంజం అప్పారావు అన్నారు. ఉపాధ్యాయులు దండ లక్ష్మణరావు - బండి ఉష దంపతుల నేతృత్వంలో నెలకొల్పిన అరవింద ఉచిత యోగా శిక్షణా కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పి సీఈఓ అప్పారావు పాల్గొని ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యానికి శరీర శ్రమ ఎంతో అవసరమని , యోగా ద్వారా మంచి ఫలితాలు పొంద వచ్చన్నారు. గత 17 సంవత్సరాలుగా ఖమ్మం నగరంలోని ఉచిత యోగా శిక్షణను ఇవ్వడం అభినందనీయమని నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం ప్రతి రోజు శిక్షణ పొందుతున్న వారికి ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలంశెట్టి రామా వీరభద్రం, అరవింద యోగా ట్రస్ట్ నిర్వాహకులు దండ లక్ష్మీనారాయణ, బండి ఉష, ఆత్మజ్యోతి,ఒక్కపూడి శ్రీనివాసరావు, రేణుక, వేముల సతీష్, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఉదయశ్రీ పాల్గొన్నారు.

# గ్రామ గ్రంథాలయానికి స్థలం వితరణ



*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో గ్రామ గ్రంథాలయ నిర్మాణానికి వేము గంగరాజు తాతయ్య నర్సయ్య, నాయనమ్మ చంద్రమ్మ జ్ఞాపకార్థంగా రెండు కుంటల స్థలాన్ని వితరణగా దానం చేసినట్లు ప్రముఖ వైద్యులు వేము గంగారాజు తెలిపారు. గ్రామంలో గ్రంథాలయంలో పుస్తకాలను చదివి, పోటీ పరీక్షలు వ్రాసేందుకు ప్రవేశ పరీక్షలు రాసేందుకు ఉద్యోగ పరీక్షల కొరకు విజ్ఞానాన్ని సంపాదించేందుకు రాష్ట్ర, దేశ, ప్రపంచ విషయాలను తెలుసుకునేందుకు, గ్రంథాలయం ఉద్యోగులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, విద్యావంతులకు అనేక పోటీ పరీక్షలు, ప్రవేశ పరీక్షలు రాసేందుకు ఈ గ్రంథాలయంలో పుస్తకాల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు వేము గంగరాజు తెలిపారు. స్థలం వితరణ చేయటం పట్ల గ్రామస్థులు వారి కుటుంబాన్ని అభినందించారు.

## కోనార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి స్వాధీనం

*మధిర,జూన్21ప్రభాతవార్త*

మధిర మీదుగా భువనేశ్వర్‌నుండి ముంబాయికి వెళ్తున్న కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్‌లో బుధవారం మధిర ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించి సుమారు 12.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబందించిన వివరాలను సిఐ నాగేశ్వరరావు తెలుపుతూ, విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీలలో గుర్తుతెలియని వ్యక్తులు తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈగంజాయికి సంబందించిన నిందితులు ఎవరు దొరకలేదని ఆయన పేర్కొన్నారు. కాగా గత కొంతకాలంగా కోణార్క్ ట్రైన్‌లో జరుగుతున్న అక్రమ గంజాయి రవాణాపై ఖమ్మం టాస్క్‌ఫోర్స్ టీంతో కలిసి తనిఖీలు నిర్వహించడం జరుగుతున్నదని, అలాగే పలు ప్రాంతాల్లో, చెక్‌పోస్టల వద్ద ఆకస్మిక తనిఖీలను చేపట్టడం జరుగుతున్నదని సిఐ తెలిపారు. ఇటీవలి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయిని తరలిస్తూ పట్టుబడిన ఇరువురు ఒడిసా రాష్ట్రానికి చెందిన నిందితులకు కోర్టు 20ఏళ్ళ జైలుశిక్షతో పాటు లక్షరూపాయల జరిమానాను విధించిన విషయాన్ని వెల్లడించిన ఆయన నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం అమ్మకంకు సంబందించిన సమాచారం ఏదైనా ఉండే తమకు సమాచారం అందించాలని ఆయన ఈసందర్భంగా ప్రజలను కోరారు.



తల్లాడలో అయినాల జ్ఞానాంబ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన మాజీ మంత్రి సంభాని



తల్లాడలో అయినాల జ్ఞానాంబ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన సిపిఎంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

## పంచాయతీ కార్యాలయంలో ఆడిట్ అధికారులు తనిఖీ

*కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:*



కామేపల్లి ఇన్‌చార్జీ సర్పంచ్ అజ్మీర అర్జున్ ఆధ్వర్యంలో 2022-23ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన క్యాష్‌బుక్, బిల్లులు, ఇంటి పన్నులు, ఇర్సాల్ నామ బుక్, తదితర ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ అధికారులు బుధవారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. అనంతరం సర్పంచ్ అర్జున్, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ సారథ్యంలో సిబ్బంది ప్రధాన రహదారి వెంబడి నివాసాల ప్రక్కన డ్రైయినేజీలో క్లీనింగ్ పనులు నిర్వహించారు.

## రైతాంగ సమస్యలపై మునెయ్యది అలుపెరుగని పోరాటం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:*



భూమి లేని నిరుపేదలకు భూమి దక్కాలని, రైతాంగ సమస్యలపై కామ్రేడ్ దానవు మునెయ్య అలుపెరుగని పోరాటాలు చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెర పాటి పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం వినాయకపురంలో దానవు మునయ్య సంతాప సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సాదారణ సభ్యుడి స్థాయి నుండి పార్టీ ఇచ్చిన సహకారంతో అనతికాలంలోనే మండల ప్రజలు గుర్తించిన నాయకుడిగా ఆయన ఎదిగారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈకార్యక్రమంలో పిట్టల అర్జున్, బి చిరంజీవి, సత్యనారాయణ, భద్రం, నిర్మల, సూరిబాబు, జగన్నాధం పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ వెంటనే ఏర్పాటు చేయండి



*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది ఉన్న మున్నూరు కాపులకు రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం రూ. 5 వేల కోట్లు నిధులు మంజూరు చేయాలని మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు దారంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థినీ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఎకరం స్థలం కేటాయించి, రూ. 2 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. అలాగే కోకాపేటలో మున్నూరుకాపులకు ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమి, రూ. 5 కోట్ల నిధులు సరిపోవని, జనాభా ప్రాతిపదికన వాటిని రెట్టింపు చేయాలని, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. రాధాకృష్ణమూర్తి, పి. వెంకటేశ్వరరావు, వనిగండ్ల వెంకటేశ్వర్లు, చాపల వెంకటేశ్వర్లు, ఎం. మధు, కోసూరి వేలాద్రి, మధు, గురిజాల సుబ్బారావు పాల్గొన్నారు.

## తల్లాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత

*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో తల్లాడ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కళాజాత ప్రోగ్రాం పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, క్షుద్ర పూజలు, సైబర్ నేరాలు, పేకాట, కోడిపందాలు, హెల్మెట్ డ్రైవింగ్, సీసీ కెమెరాల ఆవశ్యకత గ్రామ ప్రజలకు కళాజాత ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సాంబశివరావు, కానిస్టేబుల్ బాలాజీ, గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, శీలం ముత్తారెడ్డి, శీలం కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎద్దు పొడవటంతో వ్యక్తి మృతి

*ఖమ్మం (రూరల్), జూన్ 21, ప్రభాతవార్త:*



ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన రామకృష్ణ (35) అనే వ్యక్తిని ఎద్దు పొడవటం మృతి చెందిన బుధవారం సంఘటన చోటు చేసుకుంది. మృతుడి తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన వివరాల ప్రకారం రామకృష్ణ వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడని రోజులాగే సామాన్లు తెచ్చుకునేందుకు ఖమ్మం వెళ్ళి వస్తుండగా 2ఎద్దులు పొట్లాడుకుంటూ పక్కనే వస్తున్నా రామకృష్ణను ఓ ఎద్దు గొంతులో పొడవటంతో అధిక రక్తస్రావం జరిగి మృతి చెందినట్లు తెలిపారు.

## ఎస్ఎస్‌పాలెం శివాలయంలో పూజలు

*సత్తుపల్లి, జూన్ 21,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సధాశివుని పాలెం గ్రామంలోగల శివాలంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలో సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్ సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రభుత్వ 3వ సారి కూడా అధికారంలోకి రావాలని, ఎమ్మెల్యే సండ్రవెంకట వీరయ్య 4వ సారి విజయం సాధించాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చర్చిలలో కూడా ప్రార్థనలు నిర్వహించి ప్రదన్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో సధా శివుని పాలెం సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్ సరస్వతిదామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, తుమ్మూరు ప్రతాప్‌రెడ్డి, మందపాటి సాంబ శివారెడ్డి, చీకటి సత్యనారాయణ, జంగం కృష్ణ , గ్రామ దీపికలు, సరోజిని, పద్మ, దాసారి పద్మ, ముసిపట్ల సాంబశివరావు కోటమర్తి కృష్ణ, అనిపి వెంకటేష్, చింతల కృష్ణవేణి, నాగేంద్రం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం

*సత్తుపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:*



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్‌లు పాల్గొన్నారు. 2023 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితా లు 100 కి నూరు శాతం సాధించిన ఎన్టీఆర్‌నగర్ జెడ్పిఎస్ఎస్ పాఠశాల సాధించిన ప్రధానోపాధ్యాయురాలు వి. సరోజికి మంత్రి పువ్వాడ, కలెక్టర్‌లు శాలువాలతో సత్కరించారు. భవిష్యత్‌లో మీరు అనేక ఉన్నతమైన బహుమతులు, ప్రశంసలు అందుకోవాలని ఆకాక్షించారు.

## కల్లూరులో ఆధ్యాత్మిక దినోత్సవం

*కల్లూరు, ప్రభాతవార్త*



కల్లూరులోని దేవాలయాలు, మసీద్‌లు, చర్చిలు, ఇతర ప్రార్థనా మందిరాలను అలంకరణ చేసి దేవాలయాల్లో వేద పారాయణతో పాటు మసీద్, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పాస్టర్ క్లైమేట్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీద్‌లో షేక్ ఇమాం సైదల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు సాగాయి. సర్వమత సమ్మేళనం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను ఆదరిస్తుందని, అన్ని మతాలకు ప్రత్యేకతను ఇచ్చిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జెడ్పిటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటి చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, ఉబ్బన వెంకటరత్నం, మండల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, కమ్లి తదితరులు పాల్గొన్నారు.




# వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రామ్ ప్రారంభం

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాంను బుధవారం భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఆర్‌సీఓ, డిడి హెచ్ డేవిడ్‌రాజ్ ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం ద్వారా పది రోజులపాటు బాలికలకు హైదరాబాదు నుంచి వచ్చిన ప్రత్యేక నిపుణులచే తర్ఫీదు ఇస్తారని, తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ద్వారా ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు తదితర గురుకులాలు నుంచి మొత్తం 240 మంది బాలికలు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని ప్రోగ్రాం నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఓ(జనరల్) డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ.. బాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని చైతన్య పరిచే ఉద్దేశంతో ఈ



ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నప్పటినుంచే సమాజం పట్ల అవగాహన కల్పించడంతోపాటు వ్యక్తిగత రక్షణ ఎల్లా చేపట్టాలో తదితర అంశాలపై పది రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, హైదరాబాద్ నుంచి వచ్చిన కౌన్సిలర్స్ సరయు, అనుశ్రీ, సింధు, భవిష్య, చరిత, ప్రణీతలతో పాటు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల టీచర్స్, లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్‌వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు మాట్లాడుతూ .. వెనుకబడిన తెలంగాణ కోసం ప్రత్యేక రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహానాయకుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమాన్ని సమర్ధవంతగా నడిపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎనలేని సేవలు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, కెల్లా శేఖర్, కెల్లా భీమరాజు, పాయం వెంకటేష్, పిలకా నాగేందర్‌రెడ్డి, నాగరాజు, పొడకలపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

**-దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆలేరు మండలం గొల్వనకుంట గ్రామానికి చెందిన గుండెబోయిన జగదీష్ అనే యువకుడు మతిస్థిమితం లేక తప్పిపోయాడంటూ యువకుడి కుటుంబసభ్యులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదుచేశారు. గత మూడు రోజుల క్రితం దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో తప్పిపోయాడని, తప్పిపోయిన యువకుడికి 12 సంవత్సరాల వయస్సు, మెరున్ కలర్ అండ్ బ్లాక్ డ్రస్ ధరించి ఉన్నాడని ఫిరాద్యులో పేర్కొన్నారు. ఎవరిని ఆచూకి తెలిసినట్లు అయితే దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కేశవ్ తెలిపారు. దుమ్ముగూడెం పోలీసుల ఫోన్ నెంబర్ 8712682118 నెంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ ప్రజలకు తపాలా శాఖ డిజిటల్ సేవలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీసు కార్యాలయంలో సబ్ పోస్టు మాస్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోస్టల్ మేళాను నిర్వహించారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఏడాదికి రూ.399 భీమా సొమ్మును చెల్లిస్తే రూ.10లక్షల వరకు భీమా సదుపాయం కలుగుతుందని ఆయన ప్రజలకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. భీమా చేసిన వ్యక్తి చనిపోయినా, కాముకాటుకు గురై చనిపోయినా, ప్రమాదాలలో అంగవైకల్య వచ్చినా, పూర్తి భీమా వర్తిస్తుందని సబ్ పోస్టుమాస్టర్ తెలిపారు. మహిళల కోసం తపాలా శాఖ ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ సేవింగ్స్ పథకం చేపట్టిందని, ఈ పథకంలో చేరే మహిళలు రూ.1000ల నుండి రూ.2లక్షల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయవచ్చునని, రెండు సంవత్సరాలకు గాను 7.5 శాతం వడ్డీను తపాలా శాఖ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్సెస్ గోపాల్, దుర్గాప్రసాద్, స్థానిక బ్రాంచ్ పోస్టు మాస్టర్‌లు, ఏబీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## దాసాంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ దినోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయంలో బుధవారం ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజాగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజా అలంకరణ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబసభ్యుల పేరిట గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సాంస్కృతిక కళాకారుల ప్రచారం కార్యదర్శి టీటీడీహెచ్‌డీపీపీ ధర్మాచార్య కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామరక్షాస్తోత్రం నిర్వహించారు. చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు శీరపు వీరరాఘవరెడ్డి,నాటరాజస్వామి, పంపన శివరావు, పిలకా నాగేశ్వరరావు, అనురాధ, దంపతులు, ప్రసన్న, పలువురు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేఎంఎం సీవో -ఆల్ పెన్షనర్స్ ఆఫీసులో ఫారం 16 సిద్ధం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ఇన్ కం టాక్స్‌ను గత సంవత్సరం కట్టిన విశ్రాంతి ఉద్యోగులకు ఫారం 16ను తీసుకుని ఈ ఫైలింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, కావున ఇన్ కం టాక్స్ కట్టిన విశ్రాంత ఉద్యోగులు మీ ఐడి నెంబర్ తీసుకుని ఆల్ పెన్షనర్స్ ఆఫీసుకు వచ్చి తీసుకు వెళ్లి ఈ ఫైలింగ్ చేసుకొనవచ్చునని ఆఫీసు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 12 గంటలలోపు సంప్రదించగలరని తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, ఎంవీఎస్ఎస్ నారాయణ, సుబ్బయ్య చౌదరి, టి.శివప్రసాద్, వై.మంగయ్య, కిషన్‌రావు, మురళీ కృష్ణ, చుక్కా రాంబాబు, ఏటకాని సత్యనారాయణ, వి.రాంబాబు, అక్కయ్య తదితరులు తెలియజేశారు.

## భద్రాచలం ఆర్టీసీ డిపోలో యోగా దినోత్సవం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచలం ఆర్టీసీ డిపోలో బుధవారం ఉదయం హర్ట్‌ఫుల్ యోగా సంస్థవారు భద్రాచలం ఆర్టీసీ ఉద్యోగులచే మెడిటేషన్, యోగా చేయించి దాని వలన ఉపయోగాలను ఆ సంస్థ బాధ్యులైన వల్లభిరావు, శారదలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రిటైర్డ్ కండక్టర్ రామరాజు నడిపించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రామారావు, సీఐ గౌతమి, ఎస్ఎం అల్లం నాగేశ్వరరావు, డ్రైవర్స్, కండక్టర్స్, మెకానికి సిబ్బంది, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే దశాబ్ది దగా పేరుతో నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి

**-పొదెం వీరయ్య**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేస్తున్న ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మరియు స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. గురువారం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మను రావణసురుడిలాగా తయారు చేసి, పది తలలు ఏర్పాటు చేసి, తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి భరా ప్రదర్శన తీసి దగ్ధం చేయ్యాలని, అనంతరం కలెక్టర్‌కు గాని, ఆర్డీఓకు గాని, ఎమ్మార్వోకు గాని వినతిపత్రాలు అందించాలని, ఈ కార్యక్రమాలు చాలా పెద్దఎత్తున చేపట్టాలని, ఆయా పథకాల బాధిత ప్రజలు ఆ నిరసన ప్రదర్శనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలోని నాయకులంతా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు భద్రాచలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక హరిత హోటల్ గార్డెన్ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మాట్లాడుతూ.. మన దేశంలో పురాతన కాలం నుండి ఋషులు, మునులు, మహానుభావులు ఎందరో యోగాను అభ్యసించి, అనేక సత్ఫలితాలను సాధించారని అన్నారు. భారతీయ యోగాను చూసి ముక్కున వేలేసుకునే విదేశీయులు నేడు యోగా వల్ల మనసుకు, శరీరానికి కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ఆచారిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బోడా సత్యనారాయణ, మండల అద్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సీనియర్ నాయకులు ఆవులు సుబ్బారావు, వనామ వెంకన్న, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, మండల ఉపాధ్యక్షులు కొంజర్ల ముక్తేశ్వరరావు, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్, పాండురంగ చారి, లక్ష్మణ్, ప్రవీణ్, యోగా మాస్టర్ బాలరాజు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన సిపి





మధిర,జూన్21(ప్రభాతవార్త

మధిర సర్కిల్ పరిధిలోని ఖాజీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మధిరరూరల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని బుధవారం ఖమ్మం జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్‌తో కలిసి ఖమ్మం పోలీస్‌కమీషనర్ విష్ణుఎస్‌వారియర్ ప్రారంభించారు. స్టేషన్ వద్దకు చేరుకున్న సిపి,జడ్పీఛైర్మన్‌లకు వైరాఎసిపి రహమాన్, మధిర సిఐ ఒడ్డేపల్లిమురళి, మధిరటౌన్ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్, సర్కిల్ పరిధిలోని ఎస్‌హెచ్‌వోలు స్వాగతం పలికారు. వేదమంత్రోఛ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యాలయంలో ఎస్ఐ కె.శ్రీధర్‌ను ఆసీనులను చేసి కార్యకలాపాలను ప్రారంభింపచేసారు. ఈక్రమంలో సర్వమతప్రార్ధనలు నిర్వహించిన అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిపి,లింగాల, వైరా ఎసిపి రహమాన్ తదితరులు మొక్కలను నాటారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ మధిర సర్కిల్ పరిధిలో అన్ని పోలీస్‌స్టేషన్లలలో లా అండ్ ఆర్డర్‌తో పాటు విధుల నిర్వహణా బాద్యతలలో ఎప్పటిలాగే ముందుండాలని ఎస్‌హెచ్‌వోలకు ఆయన ఆదేశాలిచ్చారు. అనంతరం మధిర మీడియా ఆధ్వర్యంలో మధిర సిఐ మురళిని సిపి చేతులమీదుగా సత్కరించారు. తాత్కాలికంగానైనా అధునికంగా నిర్మాణం చేపట్టిన ఈభవనానికి సంబందించి అన్ని విధాలుగా ఉండాల్సిన మౌళిక ఏర్పాట్లపై సిపి మధిర సిఐ ఒడ్డేపల్లిమురళి,రూరల్ ఎస్ఐ కె.శ్రీధర్‌కు సూచనలు చేసారు. ఈకార్యక్రమానికి వైరా సిఐ సురేష్, ఖాజీపురం సర్పంచ్ రహీంఫర్జానాబేగం,మధిర మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్, ఎంపిపి లలిత, తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపిడివో సిలార్‌సాహెబ్,మధిరటౌన్ ఎస్ఐ సోమసతీష్‌కుమార్,బోనకల్ ఎస్ఐ కవిత,ఎర్రుపాలెం ఎస్ఐ సురేష్,ముదిగొండ ఎస్ఐ నరేష్, వైరా ఎస్ఐ మేడాప్రసాద్‌లతో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బంది,పలువురు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన సముచిత గౌరవం



మధిర,జూన్21(ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని మతాలను గౌరవిస్తూ సముచిత ప్రాధాన్యతతో కూడిన గౌరవాన్ని రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించడం జరుగుతున్నదని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో బాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురష్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని ఆలయాలు, చర్చిలు, మసీద్‌లలో ప్రత్యేక పూజలు,హోమాలు, ప్రార్ధనలు నిర్వహించారు. మధిర పట్టణంలోని వినాయక ఆలయంలో, అంబేద్కర్ సెంటర్‌లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, ఎంప్లాయిస్‌కాలనీలోని పీర్ అబ్దుల్‌ఖాదర్ దర్గాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హిందూ,క్రిస్టియన్,ముస్లీం మతాలకు చెందిన పండుగలకు ప్రభుత్వ కానుకలను అందించడం, దేవాలయాలు,చర్చిలు,మసీద్‌లలో పనిచేసే పూజారులకు గౌరవవేతనాలను అందించిస్తూ రాష్ట్రంలో ఆధ్యాత్మికతకు, సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీఠవేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మతసంబంధ అల్లర్లు లేకుండా శాంతిభద్రతలను కాపాడుతూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. ఈకార్యక్రమాల్లో ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిని హత్య చేసిన మావోయిస్టులు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూరు మండలం ఎలిమిడి గ్రామానికి చెందిన కాక అర్జున్ అనే వ్యక్తిని మావోయిస్టులు హతమార్చిన సంఘటన బుధవారం కలకలం రేపింది. గత రెండు రోజుల క్రితం అర్జున్‌ను మావోయిస్టులు కిడ్నాప్ చేశారు. భూత్‌పూర్ మాజీ సర్పంచ్ అర్జున్‌ను హతమార్చి రోడ్డుపై మృతదేహాన్ని వదిలి వెళ్ళారు. దీంతో అటుగా వస్తున్న స్థానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## రూ.1లక్ష రుణాల గడువును పొడిగించాలి

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం జ్యోతిబాపులే సెంటర్‌లో బుధవారం కులవృత్తులకు సంబంధించి రూ.1లక్ష రుణాల గడువును పొడిగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ.. దళితబంధు, రైతు బందు కిలేని ధ్రువపత్రాలు కులవృత్తులకు పెట్టటాన్ని తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే ఎటువంటి ధ్రువ పాత్రలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని, బీసీ బంధు ప్రకటించి, బీసీలందరికీ, 10 లక్షలు ఇవ్వాలని, లేని పక్షంలో బీసీలు ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిటోజు రమేష్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెందరగిరి జనార్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

**ప్రత్యేక హోమం నిర్వహించిన మేళ్ల చెరువు వెంకటేశ్వర్లు**



ఖమ్మం,జూన్ 21, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'ఆధ్యాత్మికక దినోత్సవం' ఖమ్మం గుట్టల బజారులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. అధ్యక్షులు మేళ్ల చెరువు వెంకటేశ్వరరావు దంపతల ఆధ్వర్యంలో కన్నుల పండగగా ఆధ్యాతిక్మ కార్యమ్రాన్ని చేపట్టారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంల శోభాయమానంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా, వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ వైభవంగా వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో సకాలంలో బుతుపవనాలు రావాలని, ప్రకృతి కరుణించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక హోమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## గురుకులంలో యోగా ప్రదర్శన

భద్రాచలం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భద్రాచలం గిరిజన గురుకులంలో బుధవారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు యోగాసనాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగా మానసిక ప్రశాంతతకు, శారీరధారుఢ్యానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల, కళాశాల పీఈటీ, పీడీలు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్

చర్ల ప్రభాతవార్త:

చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ వర్ధంతి సందర్భంగా చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోయం రాజారావు మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు తెలంగాణ కోసం ఉద్యమించారని ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో కేసీఆర్‌కు వెన్నంటి ఉండి రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నక్కిన బోయిన శ్రీనివాస్ యాదవ్, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, బిసి సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, ఉద్యమ నాయకుడు పటాన్ మహబూబ్, సీనియర్ నాయకులు తోటమల్ల రవి, అంకల శ్రీనివాస్‌రావు, కోంభతిని రాము, రామిగిరి అరుణ్, తడికల చంద్రశేఖర్, పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుడా ఛైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

సుడా ఛైర్మన్‌గా 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బుధవారం గట్టయ్య సెంటర్‌లోని సుడా కార్యాలయంలో సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌ని ఖమ్మం రియాల్టర్స్ అసోసియేషన్ సభ్యులు, ఖమ్మం సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రెడై అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గరికిపాటి ఆంజనేయ ప్రసాద్, తుంపాల కృష్ణ మోహన్, రాము, బండి కిషోర్, వాసిరెడ్డి నాగేశ్వర్‌రావు, మన్నేటి నాగేశ్వరరావు, సంగిరెడ్డి, ఆకుల శేకర్, లక్ష్మి నరసయ్య, నాగరాజు, సోమ సత్యనారాయణ, రియాల్టర్స్ అసోసియేషన్ సభ్యులు సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు క్రెడై అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగాదినోత్సవం



మధిరటౌన్,జూన్21(ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని బుధవారం మధిరలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యోగాగురువు నాళ్ళశ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాసవిఆర్యవైశ్యకళ్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో యోగాసనాలు వేసి యోగాయొక్క ప్రాధాన్యతను,ప్రతి ఒక్కరు యోగాను ఆచరించాల్సిన ఆవశ్యకతను గురువు వివరించారు. అలాగే దెందుకూరు పిహెచ్‌సిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టివిఎం హైస్కూల్‌లో వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యోగాడేను నిర్వహించారు. యోగాదినోత్సవాన్ని పురష్కరించుకుని గురువు శ్రీనివాసరావును పలువురు ఘనంగా సన్మానించారు. మధిర జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్‌రెడ్డి కోర్ట్ సిబ్బందితో కోర్ట్ ఆవరణలో యోగాలోపాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం - ఇద్దరు మృతి

పాల్వంచ క్రైం, జూన్ 21 - ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వస్తున్న ఇద్దరు యువకుల్లో ఒకరు దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం ఎన్‌కేనగర్‌కు చెందిన ఫైజల్ (26) తన స్నేహితుడు వీరస్వామితో కలిసి బైక్‌పై కిన్నెరసాని వైపు వెళ్తున్నారు. కరకవాగు వద్ద ట్రాక్టర్ ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానిక పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఫైజల్ అప్పటికే మృతి చెందాడు. వీరస్వామిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సిద్ధమా?

## - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, జూన్ 21 - (ప్రభాతవార్త):

నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వనమా బహిరంగ చర్చకు సిద్ధమా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సవాల్ విసిరారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మున్సిపల్ వార్డుల్లో పర్యటించి బీఎస్పీ పార్టీ జెండా ఎజెండా కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరికీ పార్టీ విధివిధానాలు తెలిసేలా ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ఏం అభివృద్ధి జరగలేదని, ఈ విషయంలో నియోజకవర్గంలోని ఏ మండల కేంద్రానికి వచ్చి అయినా సరే స్థానిక ఎమ్మెల్యే వనమాతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీ తరపున పోటీ చేసిన వనమా తనకు ఇవే చివరి ఎన్నికలని, ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గెలిచిన వెంటనే అధికార పార్టీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు తహతహలాడారని అన్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా నియోజకవర్గ అభివృద్ధి అంటు చెప్పి పార్టీ ఫిరాయించారని, ఇవన్నీ నియోజకవర్గం ప్రజలకు తెలుసునని తెలిపారు. అయితే ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కనీస అవసరాలైన మంచినీటి, విద్యుత్ కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చే కిన్నెరసాని పైప్‌లైన్ నిర్మాణం అతిపెద్ద కుంభకోణమని, ఇప్పటికీ ఎప్పటికీ లీకేజీలు జరుగుతూనే ఉంటాయని అన్నారు. ప్రజల సమస్యలపై స్పందించలేని ఏ ఒక్కరికీ, ఏ పార్టీకి ఓట్లు అడిగే కనీస అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, పోలె కనకరాజు, దాసరి జేసింగ్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.



# ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా అవసరం

## - ప్రకృతి ఆశ్రమంలో యోగా వేడుకలు

కొత్తగూడెం టౌన్, జూన్ 21 - (ప్రభాతవార్త):



ప్రస్తుత యాంత్రిక యుగంలో మనకు ఆరోగ్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరమని సింగరేణి సంస్థ జీఎం పర్సనల్ కే.బసవయ్య అన్నారు. బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పనుల ఒత్తిడి, ఎంత ఉన్నా రోజు మొత్తంలో ఒక గంట అయినా ఆరోగ్యం కోసం కేటాయించాలని ఆయన సూచించారు. ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యం కోసం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, ప్రముఖ వైద్యులు రమేష్‌బాబు, ఇరుకు బాబురావు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, ఆశ్రమ నిర్వాకులు డాక్టర్ బి.కృష్ణయ్య, సుగుణారావు, మొక్కల వెంకటయ్య, గోనె శ్రీకాంత్, బాలశౌరి, ముస్తఫా, కూనపాటి శ్రీనివాస్, నబీ సాహెబ్, బిక్కులాల్ బాలు, యోగా గురువులు పిల్లి రాజేశ్వరరావు, శ్రీనివాసరాజు, కమలారాణిలు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో యోగా డే

కొత్తగూడెం లీగల్, జూన్ 21 - (ప్రభాతవార్త):



జిల్లా కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ప్రముఖ యోగా ట్రైనర్ కమలారాణి న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి యోగాసనాలు చేయించారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. దైనందిన జీవితంలో యోగా ఎంత అవసరమో చెప్పారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సులోచన, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, పీవీడీ లక్ష్మీ, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాది పలివెల సాంబశివరావు, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, సీఏవో అనీత, వాణి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్‌ను కలిసిన జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు

కొత్తగూడెం టౌన్, జూన్ 21 - (ప్రభాతవార్త):



జిల్లాకు వచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ దంపతులను జీఎస్ఆర్ ట్రస్టు కో ఆరినడనేటర్ మోదుగు జోగారావు మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చాలు అందించారు. శాలువకప్పి సత్కరించారు.

# గణేష్ టెంపుల్‌లో ఆధ్యాత్మిక దినోత్సవం

## - పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం, జూన్ 21 - (ప్రభాతవార్త):

సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరుస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా స్థానిక ఎంజీరోడ్‌లోని గణేష్ టెంపుల్‌లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని లక్ష్మీగణపతి హోమం చేశారు. పూజా చేసి స్వామివారి దీవెనలు అందుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయన ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలు, కులాలకు సమన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, గణేష్‌టెంపుల్ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, ఈవో సులోచన, కౌన్సిలర్లు జయంతి మసూద్, పల్లపు లక్ష్మణ్, కో ఆప్షన్ మెంబర్ దూడల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

కొత్తగూడెం, జూన్ 21 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా విధులు నిర్వహిస్తూ కార్పోరేట్ జీఎం సీపీపీగా బదిలీపై వెళ్తున్న జక్కం రమేష్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. రుద్రంపూర్ ఆర్‌సీహెచ్‌పీలో జీఎంను ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డీజీఎం వి.వెంకటేశ్వర్లు, పీవీకే 5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, డీవైఎస్ఈ అజ్మీరా శ్రీనివాస్, జే.లింగా, పిట్ సెక్రటరీగా ఎస్కే గౌస్, గట్టయ్య, కుమారస్వామి, బిక్షపతి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్‌డే రన్‌ను విజయవంతం చేయండి : పుట్టా

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 21 - (ప్రభాతవార్త):

ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నుంచి ప్రారంభం కానున్న 37వ ఒలంపిక్‌డే రన్ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు రాష్ట్ర ఒలంపిక్ సంఘం, ఒలంపిక్ డే రన్ కన్వీనర్‌గా నియమించిన పుట్టా శంకరయ్య ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో సమావేశం నిర్వహించారు. పలు క్రీడా సంఘాలకు చెందిన అధ్యక్షుడు, కార్యదర్శులు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొనగా 23వ తేదీన జరిగే ఒలంపిక్‌డే రన్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు పలువురి సలహాలు, సూచనలను స్వీకరించి దానికి అనుగుణంగా క్రీడాకారులు, క్రీడాభిమానులు, శిక్షకులు, బాల బాలికలు అందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 6 గంటలకు ఈ రన్ స్టేడియం నుంచి ప్రారంభమై సూపర్ బజార్, రైల్వే స్టేషన్ వరకు వెళ్లి అక్కడ రన్ ముగుస్తుందని అన్నారు. డీఎస్పీ రెహమాన్ పాల్గొని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, ఆదినారాయణ, బాలసుబ్రహ్మణ్యం, మట్టపరినత రమేష్, హన్మంతరావు, రమేష్, వెంకటనారాయణ, స్వాతిముత్యం, ఇమాం, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే జీఎస్ఆర్ వైద్యం

**- జీఎస్ఆర్ ట్రస్టు మొబైల్ హెల్త్**

**క్యాంపునకు విశేష ఆదరణ**

*కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:* కొత్తగూడెంలో అనేక సేవా కార్యక్రమాల్లో చేపడుతున్న డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మరో వినూత్నమైన కార్యక్రమం చేపట్టారు. ప్రజల వద్దకే వైద్యం మొబైల్ హెల్త్ యూనిట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విస్త్రతంగా పర్యటిస్తూ ప్రజలకు అనేక వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మొబైల్ హెల్త్ యూనిట్‌లో ఐదుగురు వైద్యుల బృందంతో పాటు ఒక అంబులెన్స్ సేవలందిస్తుంది. రోగులకు ఉచితంగా 18 రకాల విలువైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ



చేరస్తున్నారు. ఆపరేషన్లు, మెరుగైన వైద్యం, అవసరమైన వారికి జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా హైదరాబాద్‌కు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని పాండురంగాపురంలో బుధవారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 400 మందికి వైద్యుల బృందం వివిధ రకాల పరీక్షలు నిర్వహించి 78 మందికి కంప్లీడ్ బ్లడ్ పిక్చర్, 74 మందికి బ్లడ్ షుగర్, 22 మందికి ఎక్స్ రే, 14 మందికి క్రియాటీవ్, 38 మందికి ఈసీజీ, ఉచితంగా మందులు అందించారు.




## త్రివేణిలో ఘనంగా యోగా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:*



త్రివేణి పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా టీచర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేయడం జరిగింది. యోగా అనేది ఒక సంంస్కృత పదం, యోగా అనగా మనస్సుతో శరారీన్ని మిళితం చెందించి చివరికి ఆత్మకు చేరువవ్వడం అని అన్నారు. ఈ యోగా మూలంగా ఆధ్యాత్మిక ప్రయోజనాలే కాకుండా శారీరక ఇతిబాధలైన అధిక రకనత పీడనం, గుండె రోగం, మధుమేహం లాంటి వ్యాధులను నియంత్రణలో ఉంచుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్, డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, యోగా టీచర్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రిన్సిపాల్‌గా నాగముని నాయక్‌కు అరుదైన గౌరవం

*కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఐడీవోసీలో జరిగిన విద్యాదినోత్సవంలో బెస్ట్ లెక్చరర్ ఫెలిస్టేషన్‌కింద బెస్ట్ ప్రిన్సిపాల్‌గా ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్ అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.



## అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ, జూన్ 21 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు, ప్రజా బంధువు సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. మరోసారి సీఎం కావాలని పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో కొత్వాల పూజలు జరిపించారు. ఆలయ పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... 2014 సంవత్సరంలో కేసీఆర్ సీఎం అయిన తర్వాత



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికై కంకణ ంకట్టుకొని అనేక బృహత్కర పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేట్టారన్నారు. పబడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఆశయంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. బేతంశెట్టి వెంకట్, సురరేష్, మేస్త్రీ రవి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భూములను ఆక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

**-తహశీల్దార్‌కు వినతి**

*ములకలపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :*



మండలంలోని పూసుగూడెం రెవెన్యూ పరిధిలో సీతారాంపురం శివారులో ప్రభుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు వేసి అర్ధరాత్రి అక్రమ మట్టి తోలకాలు చేస్తున్న, పక్కన ఉన్న ఆదివాసీ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదిమ ఆదివాసీల సంక్షేమ, హక్కుల పరిరక్షణ సంఘం బాధ్యులు బుధవారం తహశీల్దార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించిన భూకబ్జాదారులు గిరిజనేతరులపై ఎలాంటి సుమోటో కేసులు చేయకపోవడం వల్ల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అంతేకాకుండా అర్ధరాత్రి పదుల సంఖ్యలో లారీలతో అక్రమ మట్టిని తరలించి వెంచర్ వేయడానికి చదును చేస్తున్నారని, ఇది ఏజెన్సీ అయినప్పటికీ కేసులు పెట్టకపోవడంఏమిటని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు ముక్తేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు సోయం సత్యనారాయణ, బాడిశ భిక్షం దొర, సోయం బాబూరావు, మండల అధ్యక్షులు సోయం బాలు, నాగరాజు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జీఎంకు సన్మానం

*కొత్తగూడెం టౌన్, జూన్ 21 - ప్రభాతవార్త:* బదిలీపై వెళ్తున్న కొత్తగూడెం ఏరియా జీఎంను బుధవారం బీఎంఎస్ నాయకులు సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. జీఎంగా ఉన్న సమయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఏరియా అధ్యక్షుడు మొగిలిపాక రవి, దాసరి శ్రీను, ఆనంద్, కుమారస్వామి, కొలువురు శ్రీనివాస్, అభి, ప్రేమ్, కొత్తూరు శ్రీనివాస్, మొగిలిపాక నర్సింగరావులు పాల్గొన్నారు.



## రుద్రంపూర్ జేఏసీ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష

*చుంచుపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్ జేఏసీ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వీరబాబు సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన కుటుంబాలను ఆదుకోవాలని, ఉద్యమమే ప్రాణంగా పనిచేసిన అనేక మంది ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించిందని, స్వరాష్ట్రంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని, ఉద్యమకారులకు అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశ్భారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, ఈశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు జీవీకే, ఎంజేఆర్ సంఘీభావం

*చుంచుపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన కుటుంబాలను ఆదుకోవాలని, ఉద్యమమే ప్రాణంగా పనిచేసిన అనేకమంది ఉద్యమ కారులను ప్రభుత్వం విస్మరించిందని, స్వరాష్ట్రంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఉద్యమకారులకు అన్ని విధాలా అండగా నిలవాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జీవీకే మనోహర్, మేరెడ్డి జనార్ధన్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు. ఉద్యమకారులకు పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అశోక్‌నగర్ సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకులకు అన్యాయం

**- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

*చుంచుపల్లి, జూన్ 21 - ప్రభాతవార్త:*



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ కారులకు తీవ్ర అన్యాయం జరిగిందని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేరశారు. తెలంగాణ ఉద్యమకారుల రుద్రంపూర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లో ఒక్క రోజు నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించిన టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు సంఘీభావం వ్యక్తం చేశారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన సింగరేణి కార్మిక ప్రాంతం రుద్రంపూర్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఒకరోజు నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని, ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణం చేయించాలని, కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కరీంపాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు రైతు భీమా చెక్కులు అందజేశారు. ఇటీవల జూపల్లి యాదమ్మ, తాటి పాపయ్య, ఏనిక అనసూర్య, తెల్లం శ్రీరాములు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన రైతు భీమా చెక్కులు వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఏవో రాంశివరావు, ఏఈవో వీరేంద్రనాథ్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టు ప్రజలకు దొరకని తుమ్మలచెరువు చేపలు

-తెల్లవారక ముందే బేరగాళ్ళకు విక్రయాలు

-విశ్రాంత ఉపాధ్యాయుడి రూటే సపరేటు

అశ్వాపురం,జూన్21,ప్రభాతవార్త.



మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు రా ష్ట్రప్రభుత్వం పలు రాయితీలతో పాటు,వివిధ రకాల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తుండగా,స్థానికుల మనోభావాలను గుర్తించని కొందరు అక్రమార్కులు ఇదే అదునుగా భావించి ధనార్జనకు పాల్పడుతున్నారు. మృగశిరకార్తె రోజు స్థానిక చెరువులోని చేపలు తినాలనుకోవడం సర్వసాధారణం.ఆ రోజు చెరువు దగ్గరికే రాని మత్స్య సహకార సంఘాలు వున్నాఒకటే,,లేకున్నా ఒకటేనని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు 1200ఎకరాలలో విస్తరించి వుంది.చెరువు ఆయకట్టుకింద మొండికుంట, మల్లెలమడుగు ,రామచంద్రాపురం, నెల్లిపాకబంజర,ఆనందాపురం,సీతారామపురం ఆరు గ్రామ పంచాయతీల ప్రజలను కాదని,1980వ సంవత్సరంలో మొండికుంట ఉమ్మడి పంచాయతీగా వున్నప్పుడు ఆనందాపురంకు చెందిన ఓ వ్యక్తి 216మంది సభ్యులచే ఏర్పాటుచేసిన మత్స్య సహకార సంఘం పేరును ఉపయోగించుకొని బూర్గంపాడు మండలానికి చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు చెరువులోని చేపలను స్థానికులకు విక్రయించకుండా,తెల్లవారకముందే కంటైనర్‌లలో ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.చెరువు దగ్గరికి చేరే ప్రవేశ ప్రాంతంలో చేపలు విక్రయించినట్లయితే స్థానికుల తాకిడి తట్టుకోలేమని,వాళ్ళు కొనే 2లేదా3కిలోలను తూకంవేస్తూ కాలయాపన చేసుకునే దానికన్నా బేరగాండ్లకు విక్రయించే 50కిలోల పైనే మక్కువ చూపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికులు వెళ్ళలేని ప్రాంతాలను గుర్తించి బేరగాండ్లకు మాత్రమే విక్రయిస్తుంటారనేది నగ్నసత్యం.మత్స్య సహకారసంఘం నామమాత్రానికే వున్నా సంఘసభ్యులెవరూ స్థానికులు కానరారు.ప్రజలు తెల్లవారక ముందే చేపలకోసం చెరువువద్దకు వెళ్ళగలరా? చేపలను పగలు విక్రయించకుండా, తెల్లవారుజామున దొంగచాటుగా బేరగాండ్లకు విక్రయించడంలో మతలబేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక అధికారులు,ఆయకట్టు పరిధిలోని సర్పంచులు,జిల్లా మత్స్యశాఖ అధికారి కలుగజేసుకొని స్థానిక ప్రజలకు విక్రయించాకే బయటకు పంపాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలంత సుఖ సంతోషాలతో ఉండాలి

-ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

-మణుగూరు శ్రీనీలకంఠేశ్వర ఆలయం ఆధ్యాత్మిక దినోత్సవంలో ప్రభుత్వ విప్ రేగా



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:

ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆద్యాత్మిక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. అత్యధిక ప్రాధాన్యత ఆలయాల అభివృద్ధికి ఇస్తుందన్నారు. తొలుత ఆయన శ్రీనీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఆర్.రాంరెడ్డి, జి.కోటేశ్వరరావు, కత్తి రాము, బి.రవి, సరెడ్డిరాఘవరెడ్డి, ఏసు బాబు, ఈరెల్లి అచ్చయ్య, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, నూకారపు రమేష్, తుంగల చంద్రకళ, కృష్ణ, లక్ష్మణ్, శ్రీను, వీరన్నబాబు, నవీన్‌బాబు, సూర్యం, ఉమా పాల్గొన్నారు.

# దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, జూన్ 21 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మగుడి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలంకరణ, పూల అలంకరణ, మామిడి తోరణాలు, అరటి పిలకలతో అందంగా అలంకరణ చేయడమైంది. దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముందుగా సుప్రభాత సేవ, వేదపారాయణ, పల్లకిసేవ, వరుణ హోమం, లక్ష కుంకుమార్చనలు, ఉంజల సేవ, దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, సీహెచ్ శ్రీనివాస్ భగవతార్‌చే శ్రీ శివలీలలు హరిత కళా కాలక్షేపం, చిన్నారి వైష్ణవితో రాజరాజేశ్వరి కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని దేశ ప్రజలు చల్లగా ఉండాలని నిర్వహించారు. ముందుగా దేవస్థాన సంప్రదాయం ప్రకారం వేద పండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రజనీకుమారి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎన్‌వీఆర్‌కే ఆచార్యులు, బండి చిన్న వెంకటేశ్వర్లు, కిలారు నాగమల్లేశ్వరరావు, మాలోత్ సువాలి, గంధం వెంగళరావు, బేతంశెట్టి విజయకుమార్, ఆడెపు చిన వెంకటరామయ్య, కాటారపు లక్ష్మీనారాయణ, సంకా వెంకట రామారావు, పాయం పాపయ్య, జగన్నాథపురం సర్పంచ్ బానోత్ అనీత, దంపతులు, సేవ సమితి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రతి ఒక్కరు ప్రొఫెసర్ జయశంకర్‌సార్

# ఆశయ సాధనకు కృషి చేయాలి

-మణుగూరు ఏరియాలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి వేడుకలో ప్రభుత్వ విప్ రేగా



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:

ప్రతి ఒక్కరు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో టీబీజీకేఎస్ కార్యాలయం నందు నిర్వహించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృతిపరిచి రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అన్నారు. ఎప్పటికీ ఆ మహనీయుడి సేవలు మరిచిపోలేనివి అన్నారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జీవిత పరమార్థం తెలుసుకోవడానికి

# ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు

-అన్ని కులాలకు మతాలను గౌరవిస్తూ అభివృద్ధి సంక్షేమం అందిస్తుంది తెలంగాణ ప్రభుత్వం

-దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలను అధికారంగా నిర్వహిస్తూ బట్టలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం

-లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం, గుడ్ షెఫరడ్ చర్చ్, మాజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మనిషి తనలోకి తాను పయనించడానికి, జీవిత పరమార్ధం తెలుసుకోవడానికి ఆధ్యాత్మికతను మించిన మరో మార్గం లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకుని బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం స్తంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మంత్రి దపంతులు పువ్వాడ అజయ్‌కుమార్, వసంతలక్ష్మిలు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రోటరీ నగర్‌లోని గుడ్ షెఫరడ్ చర్చ్, తమ్ములగడ్డలోని మజీద్ ఏ అస్టాబల్‌లో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న మంత్రి పువ్వాడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆది నుండి అన్ని మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ లౌకిక స్పూర్తిని ప్రదర్శినిస్తున్నదని, భిన్నత్వంలో ఏకత్వమే ఈ దేశానికి బలం అని సమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనిస్తున్నారని, తద్వారా తెలంగాణ రాష్ట్రంలో గంగా జమునా తెహజీబ్ వర్థిల్లుతున్నదన్నారు. భిన్న మతాల భక్తి, ఆధ్యాత్మక రంగాల వైభవానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ, వేదహిత, వేద పాఠశాల సాంప్రదాయ విద్యకు ఆదరణ, గౌరవవం కరువవుతున్న నేపథ్యంలో తెలంగాణలోని వేద పాఠశాలలకు ఆలంబనగా రూ.2లక్షలు ఆర్థిక సహాయం అందించే పథఖం ద్వారా అందిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణకు నెలకు రూ.2,500 చొప్పున 1805 దేవాలయాలకు చెల్లించేవారని, కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 1840 దేవాలయాలకు ఈ పథకాన్ని వర్తింపజేయడంతో మే 2023 నాటికి ఈ పథకం కింద లబ్ది పొందే దేవాలయాల సంఖ్య 3,645కు చేరిందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.75లక్షలు మంజూరు చేసిందని, అపర కర్మ భవనం, మధిర పట్టణంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.73లక్షలు మంజూరు చేసిందని వివరించారు. దేశమే అబ్బుర పడే యాదాద్రి దేవాలయంను ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ఆలోచనలకు ప్రతిరూపంగా వాస్తు శిల్పులు, స్థపతులు, ఆధ్యాత్మికతకు అద్దంపట్టేలా రాతి దేవాలయ నిర్మాణాన్ని చేశారని అన్నారు.

**-అధికారికంగా రంజాన్ వేడుకలు, తోఫాలు**

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రంజాన్ పండుగ నిర్వహణ గంగా జమున తెహజీబ్‌కు ప్రతిరూపంగా నిలిచిన తెలంగాణ సంస్కృతి, సామాజిక స్వరూపాన్ని మరింత ద్విగుణీకృతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మొహర్రమ్, పీర్ల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమైపోయిందన్నారు. అనేక దర్గాలకు హిందువులు సైతం వెళ్తారని, దేశంలో మైనార్టీలుగా గుర్తింపు పొందిన ముస్లింలకు భరోసానిస్తూ వారి సాంప్రదాయాలను, విశ్వాసాలను గౌరవిస్తూ రంజాన్ పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు.

**-షాదీ ముబారక్ పథకం**

రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం మైనార్టీ ఆడ పిల్లల వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించే సదుద్దేశంతో 2014 అక్టోబర్ 2 నుంచి షాదీ ముబారక్ అనే ప్రయోజనాత్మకమైన పథకాన్ని ప్రారంభించి ఈ పథకం కింద షాదీ సమయంలో వధువుకు రూ.1,00,116లను ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తున్నదని, గడిచిన 9 ఏళ్ళలో 2,55,518 మంది పెళ్లిలకు 2,130.95కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ముస్లిం అనాథల కోసం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో రూ.39కోట్లతో అనీస్ ఉల్ ఘర్ నిర్మిస్తున్నారని, ఆయా పనులు చివరి దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ముస్లింల ప్రార్థనా స్థలాలు అయిన మసీదులు, మదర్సాల్లో ఉండే ఇనూమ్ మౌజమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.5వేలు గౌరవ వేతనాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 10 వేల మందికి ఈ గౌరవ వేతనాన్ని అందిస్తూ సమాజంలో వారికి గౌరవప్రదమైన హోదాను, గౌరవాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. మక్కా, మదీనాలకు హజ్ యాత్రకు నిర్వహించే నిమిత్తం రాష్ట్ర హజ్ కమిటీకి ప్రభుత్వం రూ.3కోట్ల గ్రాంటును ఇచ్చిందన్నారు.

**-అధికకారికంగా క్రిస్మస్ పండుగ**

రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రతీ ఎటా రాష్ట్ర వ్యాప్తం అధికారింగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాదని, క్రిస్మస్ విందులు ఎర్పాటు చేస్తున్నదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని చర్చిలలో ఒక్కో చర్చికి రూ.2లక్షల చొప్పున కేటాయించి క్రిస్మస్ విందులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రతి ఏడాది పేద క్రైస్తవులకు కొత్త బట్టలను పంపిణీ చేస్తూ 2022 క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2.85లక్షల మందికి క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను పంపినీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్రిస్టియన్ ఆత్మగౌరవ భవనం నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన కోకాపేట్‌లో 2 ఎకరాల విస్తీరణంలో రూ.10కోట్లతో క్రిస్టియన్ భవన్‌ను తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్నదని, దీంతో పాటు చర్చీలు, గ్రేవ్ యార్డుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిధులు సమకూరస్తున్నదన్నారు. ఇలా అనేక కార్యక్రమాలతో పాటు సందర్భానుసారం ప్రభుత్వం పలు ఉత్సవాలు, కార్యక్రమాలకు నిధులను విడుదల చేస్తూ రాష్ట్రంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా చర్యలు చేపడుతున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, బుర్రి వెంకట్‌కుమార్, దండా జ్యోతిరెడ్డి, దాదే అమృతమ్మ సతీష్, మదురి ప్రసాద్, మక్బూల్, ఆయల చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు, పాస్టర్‌లు జాన్ కాంతారావు, బి.సత్యపాల్, జోజి, జిల్లా మైనార్టీ అధికారి మెహమూద్, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, షౌకత్ అలీ, మెహబూబ్ అలీ, ముఫ్తీ ఖలీక్, తాజ్‌ఉద్దీన్, ఎండి గాయాజ్, షంశుద్దిన్, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## సర్వజ్ఞలో ఘనంగా యోగా దినోత్సవం

ఖమ్మం విద్యావిభాగం, జూన్ 21,ప్రభాతవార్త:




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వి.డి.ఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో బుధవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని యోగా గురువు ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె. నీలిమా, ప్రిన్సిపల్ మానస, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం !!

### త్రివేణిలో యోగా వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, జూన్ 21,ప్రభాతవార్త:




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యోగా శిక్షకులు వెంకట సాయి విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులచే పలు రకాల యోగాసనాలు ధాన్యం, సాధన చేయించారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా యోగా దినోత్సవం

ఖమ్మం విద్యావిభాగం, జూన్ 21,ప్రభాతవార్త:



స్థానిక శ్రీనగర్ కాలనీలోగల రెజోనెన్స్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 2015 జూన్ 21 నుండి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. యోగా చేయడం ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ అలవరుచుకోవచ్చని యోగా విశిష్టతను తెలిపారు. డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపల్ ఎం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గృహ ఋణ మేళా

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖాతాదారుల అవగాహన సదస్సు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ఖమ్మంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రీజీనల్ మేనేజర్ విజయ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గృహ ఋణ మేళా ఈనె 20 నుండి సెప్టెంబర్ 30 వరకు నిర్వహిస్తున్నదని, ఈ కాల వ్యవధిలో గృహ ఋణం పొందిన ఋణ గ్రహితలు ఎలాంటి ప్రొసెసింగ్ ఫీజు చెల్లించాలిసనవసరం లేదని, వడ్డి రేటు మార్కెట్ లోనే అత్యల్పంగా 8.35% నుండి వేరే ఇంత బ్యాంకుల, నాన్ బ్యాంకింగ్ సంస్థల నుండి టేక్ ఓవర్ చేసుకున్న వారికి, సాధారణ గృహ ఋణలకు 8.55% నుండి ప్రారంభం అవుతుందని, ప్రత్యేకంగా మహిళా ఋణ గ్రహితలకు 0.05% తగ్గింపు కూడా ఉందని తెలియజేశారు. బ్యాంక్ ప్రస్తుత మార్కెట్‌లోనే డిపాజిట్లపై అత్యధిక వడ్డిని అందిస్తున్నది. బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ పథకాలైన వికాస్ 444 అండ్ 777 లలో అత్యధికంగా 7.5% వడ్డిని అందిస్తున్నది. ప్రత్యేకంగా సినియర్ సిటిజన్లకు 0.5% అఘధిక వడ్డిని డిపాజిట్లపై అందిస్తుందని, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల కాల వ్యవధి గల డిపాజిటలపై అత్యధికంగా 7.15% వడ్డిని అందిస్తున్నది. బ్యాంక్ ప్రవేశ పెట్టిన స్పెషల్ డిపాజిట్ పథకాలు ఈనెల 30 వరకు మ్రావే అందుబాటులో ఉన్నందున ఖాథాదారులు, ప్రజలు ఈ పథకాలలో డిపాజిట్లు చేసి అధిక వడ్డి లాభాన్ని పొందవలసిందిగా సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల నుండి మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు గొప్పవరం

అశ్వాపురం,జూన్21,(ప్రభాతవార్త).



రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు గొప్పవరాలని ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం అశ్వాపురంలోని రైతువేదికలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 14లక్షలమందికి లబ్ది చేకూరిందన్నారు. అభివృద్ధి,సంక్షేమంలో కేసీఆర్ రాజీపడరని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇతరులు అనుకరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా 44లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, తహశీల్దార్ ఎం.ఎ రాజు, సర్పంచులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగులో వైద్య శిబిరం

అశ్వాపురం,జూన్21,(ప్రభాతవార్త).



మల్లెలమడుగు పంచాయతీలో విషజ్వరాలతో యువకుల మరణాలు సంభవిస్తున్నాయని గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి ఇంటింటా జ్వరం సర్వే నిర్వహించాలని సర్పంచ్ కోడి కృష్ణవేణి అభ్యర్ధనమేరకు బుధవారం మండల వైద్యాధికారి సంకీర్తన, ఎఎంఓ గొంది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న బాధితుల రక్తనమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామంలో సంభవించేది డెంగ్యూ మరణాలు కాదని, ప్రజలు భయాందోళనలకు గురికావద్దని సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతల గురించి వివరించారు.సాయంత్రం గ్రామంలో ఫాగింగ్ చేపట్టారు. వైద్యశిబిరంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, హెచ్ఎ రాజేష్,ఎఎన్ఎం లలితకుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం


అశ్వాపురం,జూన్21,(ప్రభాతవార్త



మల్లెలమడుగులోని డిజిటల్ కామన్ సర్వీస్ సెంటర్ మరియు శ్రీ రామచంద్ర హార్ట్‌ఫుల్ నెస్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం యోగా దినోత్సవాన్ని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా విశిష్టతను, ప్రయోజనాలను వివరించారు.యోగాతో మానసిక వత్తిని అధికమించవచ్చని ,శరీరం ఉత్సాహంగా,ఆరోగ్యంగా వుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పలు ఆసనాలను విద్యార్దులతో ప్రాక్టీస్ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి, ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న,శ్రీ రామచంద్ర మిషన్ నిర్వాహకులు యానాల మల్లారెడ్డి,నిర్మల దంపతులు, సీఎస్‌సీ నిర్వాహకులు బొమ్మరాత నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయులు విజయభాస్కర్, వీరయ్య, వెంకటరెడ్డి ,మాధవి,పీఈటీ వేదకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన జడ్పీసీఈవో విద్యాలత

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీసీఈవో విద్యాలత కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తొలుత పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీడీవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-మణుగూరు ఏరియా యోగా డేలో జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



ప్రతి ఒక్కరు యోగాను దైనందిన జీవనంలో భాగం చేసుకోవాలని యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక జీఎం కార్యాలయంలో యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాల పట్ల ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కల్పించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు యోగా పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అనేక రకాల శారీరక రుగ్మతులను యోగా దూరం చేస్తుందన్నారు. ప్రతి ఒక్క ఆసనం ఆరోగ్యానికి సోపానం అని అన్నారు. తొలుత యోగా గురుజీ సాంబశివరాజు యోగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, నలగల రమేష్, కె.వెంకట్రావ్, వెంగల్‌రావు, శ్రీనివాసమూర్తి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, సింగు శ్రీనివాస్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో డెంగ్యూ జ్వరాలు నివారణకు చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు మండల సీపీఐ అధ్యక్ష, కార్యదర్శులు**

**జంగం మోహన్‌రావు, దుర్గాల సుధాకర్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



పినపాక ఏజెన్సీలో డెంగ్యూ, మలేరియా జ్వరాల వలన అనేక మంది ఆసుపత్రి పాలవుతున్నారని ఇప్పటికే కొంత మంది డెంగ్యూతో మరణించారని డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల సీపీఐ అధ్యక్ష, కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గాల సుధాకర్ అన్నారు. మణుగూరు సీపీఐ కార్యాలయంలో వారు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో దోమల మందు పిచికారి చేయాలని, డెంగ్యూ, మలేరియా జ్వరాలు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పినపాక ఏజెన్సీలోని మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాలపై జిల్లా కలెక్టర్, డీఎంఅండ్‌హెచ్‌వో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రత్యేకంగా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పరిసరాల పరిశుభ్రతకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎస్‌కే సర్వర్, ఉమర్, సోందె కుటుంబరావు, తోట రమేష్, అక్కి నర్సింహారావు, ఎస్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న దశాబ్ధి దగా

**-పినపాక నియోజకవర్గం కాంగ్రెస్**

**కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



ఈ నెల 22న పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులో దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజానీకాన్ని మరోమారు మోసం చేస్తుందన్నారు. ఇందుకు నిరసనగా దశాబ్ది దగా కార్యక్రమాన్ని నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశా మేరకు ఈ నెల 22న మణుగూరు పట్టణంలో దశాబ్ది దగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, బీరం సుధాకర్‌రెడ్డి, కే.మాధవరావు, సత్యనారాయణ, లతీఫ్, ఆదినారాయణ, శివ, లాలు, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21:



భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీటీపీఎస్) రైల్వే లైన్‌లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం దీక్ష శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు సందర్శించి తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటీపీఎస్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన విధంగా రైల్వే లైన్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, మీసాల దుర్గారావు, భిక్షపతి, రవికుమార్, నాగేషు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న సీఎం:ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, ఇల్లెందు నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కోరారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం ఇల్లెందు శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛండీయాగం నిర్వహించి హోమం చేశారు. ఆలయ అర్చలకులు



పూర్ణకుంభం, కోలాటంతో ఘనస్వాగతం పలికారు. దర్శన అనంతరం వేదపండితుల వద్ద కుటుంబ సభ్యులు ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, దేవాలయాలకు అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో జరుగుపుకే ప్రతి పండుగలో సర్కార్ సాయం అందించడంతో ముందు వరసలో ఉందన్నారు. దసరా, మతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, మసీదులకు మరమ్మతులు, కిస్మస్ పండుగకు దుస్తులు భోజన వసతి ఏర్పాటు చేసి మత పెద్దలకు పారితోషికాలు అందించడంలో ముందున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, హరిహర క్షేత్రం ఆలయ కమిటీ ఛైర్మన్ కృష్ణలోదు, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, ఆలయ నిర్వహణ అధికారి భీమవరపు సూర్యప్రకాశరావు, 12వ వార్డు కౌన్సిలర్ సిలువేరి అనిత, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మానవ జీవన విధానంలో మమేకమైనది యోగా



ఇల్లెందు, ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో బుధవారం యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ మనిషికి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక కోణాలన్నింటినీ సంయోగపరచి, స్థిరమైన, సంతృప్తికరమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి దోహదం చేస్తుందన్నారు. చాలా మందికి యోగా అంటే యోగాసనాలు అనే తెలుసని, యోగా అనేది ఋగ్వేద కాలం నుంచి ప్రస్తావనలో ఉందని, ప్రస్తుత కాలంలో యోగా సాదన వల్ల మానసిక శరీరక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. యోగా ద్వారా ఏకాగ్రత సాధించి పరతత్వ సానిద్యాన్ని పొంది, తను అంతరదంగలోనే సాధకుడు సమస్త విశ్వాసాన్ని దర్శిస్తాడని ఆశ ధర్మం చెబుతుందన్నారు. యోగా సాధనలో శ్రీయ సామర్థ్యం గుండె బలోపేతం కావడానికి, ఆత్మ విశ్వాసం పెరగడానికి దోహదపడుతుందని, రోజుకు కనీసం 30 నిమిషాలు పాటు యోగ చేస్తే చాలా వరకు జబ్బుల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. యోగా కార్యక్రమాలను జేకే ఓసీ, ఎస్అండ్‌పీసీలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం ఈఈ గిరిధరరావు, జీఎం కార్యాలయ అధిపతులు జీవీ మోహన్‌రావు, విజయశేఖర్‌బాబు, దిలీప్‌కుమార్, బాలాజీనాయుడు, శ్రీహరి, సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# 23న ఎల్లన్న 27వ వర్ధంతి సభ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ప్రజల నుంచి ప్రజల్లోకి అనే నినాదంతో ప్రజాపంథా మార్గంలో ప్రయాణించి 27 సంవత్సరాల క్రితం పోలీస్ ఎన్‌కౌంటర్లో అమరత్వం పొంది ప్రజల హృదయాలలో చిస్మరణీయంగా నిలిచిన యోధుడు ఎల్లన్న 27 వర్ధంతిని ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, నాయకురాలు చంద్ర అరుణ, నాయిని రాజులు అన్నారు. ఇల్లెందులోని ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం, వరంగల్, ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలను సమీకరించి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఎల్లన్న ఆనాటి ప్రభుత్వం టార్గెట్ చేసి ఎన్‌కౌంటర్లో హతమార్చి ప్రజాపంథాఉద్యమాన్ని నిర్మూలించవచ్చని హతమార్చారని తెలిపారు. ఎల్లన్న మరణం ఏజెన్సీ ప్రాంత ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అయినా ప్రజలు ప్రజాపంథా జెండాను వదలకుండా ఆయన మార్గంలో పయనిస్తున్నారని తెలిపారు. దేశంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మతతత్వ, ఫ్యూడల్ విధానలతో ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తూ దేశ ప్రజలను ఐక్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా వెల్లువను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సభకు ముఖ్య వక్తలుగా ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో నాయులు ఆర్‌ఎస్సీ బోస్, బుర్ర వెంకన్న, గంగాధర భాస్కర్, కాంపాటి పృథ్వీ, మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, కొర్స కోటయ్యలు పాల్గొన్నారు.

## యోగా జీవిత కాలాన్ని పెంచుతుంది

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు జేకేలోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం అంతర్జాతీయ 8వ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యోగా s నిర్వహించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్ మాట్లాడుతూ యోగా మనిషి జీవిత కాలాన్ని పెంచుతుందని, ప్రతి ఒక్కరు యోగా చేసి జీవిత కాలాన్ని పెంచుకోవాలని సూచించారు. ఉదయం యోగా చేస్తే దేవుడికి చేసిన పూజలు, ఇతరలకు చేసిన సహాయం, పెద్దలకు చేసిన సేవలు, ఎప్పటికీ వృధా కావు అన్నారు. కార్యక్రమంలో విశ్వనాథం, ఆజాం, యాకయ్య, నాగేశ్వరరావు, డాక్టర్ రేవంత్, నరసయ్యలు పాల్గొన్నారు.

## దశాబ్ది దగా నిరసనను విజయవంతం చేయాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: దశాబ్ది దగా నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దోచుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిగ్గదిసి ఆడిగేందుకు దశాబ్ది ఉత్సవ దగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఏ బ్లాక్ అద్యక్షుడు యంప జలిల్, భూక్య దేవానాయక్ , నాయకులు దల్సింగ్, అలెం రవికుమార్, ధర్మా, బానోత్ సరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ ఫలితంగానే అవార్డులు : మున్సిపల్ ఛైర్మన్



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపాలిటీలో కార్మికుల శ్రమ ఫలితంగానే ఈరోజు ఇన్ని అవార్డులు తీసుకోగలిగామని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్మికులను పాలకవర్గం ఘనంగా సత్కరించింది. సఫాయి అమ్మ సలాం అమ్మా.. సఫాయి అన్న సలాం అన్న.. కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్మికులందరినీ ఘనంగా సత్కరించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అనునిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడుతున్నారని తెలిపారు. వారి శ్రమ ఫలితంగానే మున్సిపాలిటీకి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు వస్తున్నాయని తెలిపారు. వారిని గౌరవించడం మన అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అకుషావలి, 24 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.




## రైతుల సమస్యలు ప్రభుత్వమే పరిష్కరించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: రైతుల సమస్యలు ప్రభుత్వమే పరిష్కరించాలని న్యూడెమోక్రసి మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ బుధవారం తహశీల్దార్ వీరభద్రంకు వినతిపత్రంను ప్రజా పంథా మండల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ధర్మపూరి శ్రీనివాసచారి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సబ్సిడీతో అందించడం లేదన్నారు. నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోడు సాగుదారులందరికీ హక్కులు కల్పించి రైతుబంధు ఇవ్వాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్పులా సుందర్, నాగరాజు, లింగ పాల్గొన్నారు.

## కేవోసిలో ఓబిలో స్థానికులకే అవకాశం కల్పించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త: కోయగూడెం ఓబిలో పనిచేస్తున్న కార్మికులందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో ఎల్ఎస్ఎన్ యాజమాన్యానికి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడారు. ఓబిలో సీనియార్టీ ప్రకారం అందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కలినత శంకర్, పొదెం హరీష్, కొటిలింగం, కల్తి వెంకటేశ్వర్లు, గుగులోత్ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి సభను జయప్రదం చేయండి



టేకులపల్లి,ప్రభాతవార్త: ఈ నెల 26వ తారీఖున హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రజాపంథా మండల కార్యదర్శి ధర్మపూరి వీర బ్రహ్మాచారి పిలుపు నిచ్చారు. డివికె ప్రథమ వర్ధంది పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు.డీవీకే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా ప్రజల సమస్యల పరిష్కారమే మార్గమని ప్రజాపంథా పార్టీని చెక్కుచెదరకుండా కాపాడుకఉంటూ పార్టీని బలోపేదం చేశాడని అన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని డివికే వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.అదేవిధంగా ఈ నెల 23న ఇల్లందు విజ్ఞాన కేంద్రంలో జరిగే ఎల్లన్న 27వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సుందర్, నాగరాజు, లింగ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

టేకులపల్లి, ప్రభాతవార్త:



కోయగూడెం ఉపరితల గనిలో బుధవారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ సౌరబ్ సుమన్ మాట్లాడారు. శరీరాన్ని బుద్ధితో బుద్ధిని మనసుతో మనస్సును ఆత్మతో ఆత్మను పరమాత్మతో ఐక్యం చేయడమే యోగ పరమార్ధం అని ఆధ్యాత్మిక శక్తి ఆలంబనగా శరీరక మానసిక ఆరోగ్యాల కోసం సాగించే స్థాదప యోగ అని అన్నారు. యోగా యొక్క ప్రాముఖ్యతను అవశ్యకతను తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి మేనేజర్స్ రాజు, రవికుమార్, విశ్వనాధరెడ్డి , గుర్తింపు సంఘం కార్యదర్శి ఆశోక్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహార్దశ : మెచ్చా

<u>అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:</u>
మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహార్దశ ఏర్పడిందని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మెచ్చా పాల్గొన్నారు. మన ఊరు మన బడి పథకం ద్వారా మండలంలోని ఊట్లపల్లి రూ.25.5లక్షలతో నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని,



పేరాయిగూడెం బిసి కాలనీలో రూ.16లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు.



విద్యార్థులతో ముచ్చటించి తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఎంఇఓ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి సిఎం కెసిఆర్ మన ఊరు మన బడికి రూప కల్పన చేశారని, విద్యార్థులకు ఉపయోగ పడేలా 12అంశాలలో ప్రభుత్వ బడులను ఉన్నతీకరిస్తున్నారని, డిజిటల్ తరగతులు నిర్వహించడానికి వీలుగా ఎల్ఎఫ్పిలను పాఠశాలలకు అందించారని అన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులంతా ఐకెఎస్‌లు, ఐపిఎస్‌లు కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం స్థానిక వికెడివి కళాశాలలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి యోగసనాలు వేశారు. యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నారంవారిగూడెం కాలనీలో రూ.9లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను, పంచాయతీ భవనానికి కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభింపచేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి,



జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ విల్సన్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిఇ కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

<u>దమ్మపేట ఏజెన్సీ,జూన్ 21,ప్రభాతవార్త:</u>



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డా. మన్యం రమేష్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో యోగా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పశు వైద్యాధికారి ఆయన మాట్లాడుతూ మన దేశంలో పురాతన కాలం నుండి మునులు ఎందరో యోగాను అభ్యసించి అనేక సత్ఫలితాలను సాధించారన్నారు. వారు మానవాళికి అందించిన యో గా అపూర్వమైందని పేర్కొన్నారు. యోగా అంటే శారీరక వ్యాయమమే కాక, శ్వాస ప్రక్రియ అనుకంటారు కానీ, మానవుడికి అనంతమైన మేధాశక్తి, ఆత్మ శక్తి కలయికే యోగా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలు వ్యాపారస్థులు, వాకింగ్ స్టార్స్ సభ్యులు నల్లగుళ్ల సత్యనారాయణ, సుబ్బారావు, యార్లగడ్డ ఈశ్వర్‌రావు, సత్యనారాయణ, కేవీ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో వైద్య శిబిరం



<u>దమ్మపేట, జూన్ 21 ప్రభాతవార్త:</u>
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం వారికి ఆరోగ్య సూచనలు, సలహాలు అందజేశారు. వర్షాలు మొదలౌతున్న క్రమంలో ప్రతీ ఒక్కరూ ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్జిన నీటిని తాగాలను, దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌శాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## జెఎసి నాయకులకు సత్కారం



<u>దమ్మపేట, జూన్ 21 ప్రభాతవార్త:</u>
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురష్కరించుకొని మండలంలోని విద్యా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని సకలజనుల సమ్మెలో 42రోజులు పాల్గొన్న ఉపాధ్యాయ ఉద్యమ జెఎసి నాయకులు కొత్తపల్లి సీతారామయ్య, తూముల నాగాచారిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఎంఇఓ కీసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషిచేయాలి

<u>అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:</u>
తెలంగాణ జాతిపిత స్వర్గీయ జయశంకర్ సర్ ఆశయ సాదనకు ప్రతీ ఒక్కరూ కృషి చేసి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలంగాణ ఉద్యమ నాయకులు షేక్ ముబారక్‌బాబ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్థంతి పురష్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో తనవంతు కృషిని అందించిన జయశంకర్ తెలంగాణ చరిత్రలో ఎప్పటికి గుర్తుండిపోతారని అన్నారు. విద్యార్థిదశనుండే ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, రాంబాబు, సలీమ్, సంగీత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లైబ్రరీని ప్రారంభించిన ఎంపిపి

<u>అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:</u>



పట్టణ సమీప దొంతికుంట సిపిఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ విభాగాన్ని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ మూర్తి బుధవారం ప్రారంభించారు. విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా పలు రకాల పుస్తకాలను లైబ్రరీలో ఉంచడం జరిగిందని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, సర్పంచ్ అట్టం రమ్య, ఇఓ హరికృష్ణ పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో వగ్గెల పూజ



<u>అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:</u>
టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ బుధవారం మండలంలోని బచ్చువారిగూడెం పంచాయతీలోని పెదవాగు ప్రాజెక్టు, జట్టివారిగూడెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ డిక్టరేషన్ కరపత్రాల ఆవశ్యకతను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ బండ, ఇంటినిర్మాణానికి రూ.5లక్షలు, మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూసి పాండురంగ, కందుల వెంకటేశ్వరావు, ఊకే ముత్తయ్య, వెంకయ్య, జెట్టి రాజేష్, కలపాల రమేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసానికి యోగా దోహదం



<u>అశ్వారావుపేట రూరల్, జూన్ 21 ప్రభాతవార్త:</u>
వ్యక్తిత్వ వికాసానికి యోగాసనాలు ఎంతో ఉపయోగ పడతాయని కెమిలాయిడ్స్ మేనేజర్ వి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కమిలాయిడ్స్, వికాస తరంగణి ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం కార్మికులకు, సిబ్బందికి యోగ ఆవశ్యకత గురించి వివరించారు. యోగాసనాలు, ద్యానం, ప్రాణయామం చేయించి వాటి ఉపయోగాలను తెలిపారు. దైనందిక జీవితంలో యోగా ఒకభాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కెమిలాయిడ్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో రైతాంగ సమస్యలను పరిష్కరించాలి



<u>దమ్మపేట ఏజెన్సీ, జూన్ 21, ప్రభాతవార్త:</u>
కరీఫ్ సీజన్‌లో రైతాంగానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ, సహకారాలు అందించాలని మండల అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం డివిజన్ అధ్యక్షులు వగ్గెల ప్రసాద్ మాట్లాడుతూ రైతు బంధుతో పాటు సాగుకు అవసరమైన వ్యవసాయ ఉపకరణలను అందించాలని కోరారు . పంట రుణాలు పూర్తిగా రద్దు చేసి, కొత్తరుణాలు మంజూరు చేయాలని కోరారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను అందించాలని కోరారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాల క్రయ విక్రయాలపై నిఘా ఉంచి రైతులు నష్టపోకుడా చూడాలని డిమాండ్ చేశారు. పోడు సాగు చేసు కుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలను అందించి, రైతు బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటికెఎస్ కార్యదర్శి కుంజా కాంతారావు, నాయకులు సంజీవరావు, కుర్సం వీర స్వామి, వీరరాఘవయ్య, కారం నీలయ్య, కారం మహేష్,, కారం లక్ష్మణుడు, రాముడు,రాజమ్మ, సాయమ్మ,కవిత, మునిమ్మ పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలి



<u>అశ్వారావుపే టౌన్, జూన్ 21 ప్రభాతవార్త:</u>
ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, యంత్ర పరికరాలు అందజేయాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం (ఎఐపికెఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రైతాంగ సమస్యలపై స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహశీల్దార్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాల బారిన పడకుండా కల్తీ లేని విత్తనాలు అందేలా చూడాలని, సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు, పరికరాలు అందించాలని, పాత రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు అందజేయాలన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి ప్రభాకర్, కె కల్లన్న, కె వెంకటేష్, కన్నయ్య, బుచ్చిరాజు, శ్రీరాములు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### -ఆసుపత్రిలో పండ్లు పంపిణీ
### -మరోసారి ఎంఎల్ఏను గెలిపించాలి





*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 21*

వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవ వేడుకలను కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, పిహెచ్‌సిలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పి ఉమాశంకర్, ఇస్తావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసారు. అనంతరం స్థానిక పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఎంఎల్ఏ మండల అబివృద్ది కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరి చేయడంతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. చీమలవారిగూడెం నుండి పేరుపల్లి వరకు ఐదున్నర కోట్లతో ఆదివాసీలకు బిటి నిర్మాణం, వంతెన ఏరా ్పట్లలో విశేష కృషి చేసినట్లు చెప్పారు గ్రామ కమిటి నేతలు కార్యకర్తలు రాములునాయక్‌ను బారీ మెజారిటీతో గెలిపించేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల,తోటకూరి పిచ్చియ్య, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల రైతుబంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, గుగులోతు పద్మా మంగ్యానాయక్, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ ్య, నాయకులు అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, అడపా పుల్లారావు, సాయిన్ని తిరుపతయ్య, బానోతు సక్రునాయక్ , మహిళా నాయకురాలు బానోతు పద్మావతి, పప్పుల నిర్మల, నరేష్‌నాయక్, మర్స కట్ల రోశయ్య, భూక్యా రాంకిషోర్‌నాయక్, మైనార్టీ సంఘ అధ్యక్షులు గౌస్ పాషా, బానోతు కోటి, హారు, జాల సాంబ, బానోతు వీరన్న (చక్రం), ఆదెర్ల రామారావు, షేక్ మున్నీర్ పటేల్, షంషుద్దీన్, షఫీ, యాకూబ్‌పాషా, అజమత్, ఆంగోతు మత్రు, కార్యాలయ ఇంచార్జి తోగర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 21*

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి పంచాయతీ పరిధిలోని సింగరేణి సోలార్‌ప్లాంటులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ప్లాంటు గేటు ముందు జెఏసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నేతలు కె నరేంద్ర, యాకోబుచావలి, తాళ్లూరి కృష్ణలకు మాట్లాడుతూ సోలార్‌లో పనిచేస్తున్న కార్మికులకు సింగరేణి బిహెచ్ఇఎల్, సోలారీస్ కంపెనీలు అగ్రిమెంటు చేయాలని డిమాండ్ చేసారు. షిప్టులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని కోరారు.సోలార కార్మికులను పర్మినెంటు చేయాలని పిఆర్‌సికి అనుకూలంగా వేతనాలు బోనస్‌లు చెల్లించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్, వినోద్ వీరు, మూడు శంకర్, దారావత్‌రాజు, హనీబ్, ప్రేమ్‌సింగ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా శ్రీకోదండ రామాలయంలో సుదర్శన హవనం(హోమం)

*వైరా,జూన్21,ప్రభాతవార్త:*





వైరా శ్రీకోదండ రామాలయంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా దేవాలయశాఖ వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందించే సాధనంగా బుధవారం శ్రీసుదర్శన హోమాన్ని లోక సంరక్షణార్ధం, సర్వజనహితం రాష్ట్ర సస్యశ్యామలం, రాష్ట్ర ప్రగతి కొరకై పాంచరాత్ర ఆగమ ప్రకారంగా ఆలయ అర్చకులు శ్రీ ఆరుట్ల సతీష్‌కుమార్ ఆచార్యులు, రుత్వికులు శ్రీకంజర్ల సత్యనారాయణ చార్యులు శ్రీగట్టు రవికుమార్ ఆచార్యుల బ్రహ్మత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాములునాయక్ విచ్చేసి వారి పుట్టినరోజు సందర్భంగా పూజలో పాల్గొని కోదండరామస్వామివారి ఆశీస్సులు పొందారు. వీరికి ఆలయ మేనేజర్ ఎస్‌విడి.ప్రసాద్, చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు దంపతులు సత్కరించి స్వామి యొక్క శేష వస్త్రం బహూకరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఎంపిపి పావని, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వరరావు, పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, గజ్జల కృష్ణమూరినత, మణి దంపతులు, మిట్టపల్లి శ్రీనివాసరావు, అన్నదాన వెంకటేశ్వరరావు, శ్రీరామనేని శ్రీనివాసరావు, రంగా సత్యనారాయణ, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు విచ్చేసి స్వామి వారిని సేవించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# మనసు ఆత్మను ఏకం చేసే సాధనమే యోగా

*గార్ల, జూన్21 ప్రభాతవార్త:*

తనువు, మనసు, ఆత్మను ఏకంచేసి మానవ శరీరాన్ని మానసికంగా ఆరోగ్యంగా ఉంచే గొప్ప సాధనమే యోగా అని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యధికారి డాక్టర్ ధరావత్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం పిహెచ్‌సి పరిధి పల్లె దవఖాన ఆధ్వర్యంలో గార్ల2, 3పిహెచ్‌సి ముల్కనూరు, సీతంపేట, మర్రిగూడెం, పెద్దకిష్టాపురం, కొత్తపోచారం, పలు గ్రామాలలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో యోగాకార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమపాఠశాల యోగాదినోత్సవం నిర్వహించి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులు, పాఠశాల ఉపాద్యాయ, సిబ్బంది,తో వైద్యసిబ్బందితో కలిసి ఆయన యోగా నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈకంప్యూటర్ తరంలో ఉరుకులు పరుగుల జీవితంలో ఆరోగ్యం గూర్చి మరిచిపోతున్నారని, ఆరోగ్యం చక్కగా ఉంటే డబ్బులేకున్నా కోటీశ్వరుడేనని అన్నారు. జీవాత్మను పరమాత్మతో అనుసందానించే ప్రక్రీయ మానసిక ఒత్తిళ్ళను దూరం చేస్తూ మానసిక ఉల్లాసం, ఆనందాన్ని శారీరక సంపదనిచ్చె దివ్య ఔషదమే యోగా అనిఅన్నారు. నిత్యం కుటుంబ పోషణ జీవితంలో ఎదురువతున్న సమస్యలు, మానసిక ఆందోళన యోగాతో పటాపంచల్ అవుతాయని యోగాను నిత్యజీవితంలో భాగం కావాలని, యువత, పిల్లలు అందరు నిత్యం తప్పక యోగాను చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కోటేశ్వరీ, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు ఇస్మాయిల్‌బేగ్, పార్వతి, పద్మ, విజయలక్ష్మి, పాఠశాల ఉపాద్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.




## బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న సింహాచలం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 21*

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల మీటకోటి సింహాచలం బెస్ ్ట ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ విపి గౌతమ్, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ చేతలు మీదుగా ప్రిన్సిపాల్‌కు అవార్డును అందజేసారు. ఇంటర్ విద్యావిబాగంలో గ్రామీణ ప్రాంతంలో విద్యార్ధులను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించటంతోపాటు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషికి ఈ అవార్డును అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 21*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో బాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని కోటమైసమ్మ అమ్మవారి దేవస్తానంలో పూజారి కైలాస్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, లలిత సహస్ర నామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పర్సా అనంతరామయ్య ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాబిరామారావు, ఇట వేణుగోపాలాచార్యులు, పర్సా సాయికుమార్, సర్పంచ బానోతు బన్సీలాల్, ఎంపిటిసి మూడు జ్యోతిమోహన్, విద్యార్దులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గో రక్షణ చట్టాన్ని అమలుచేయండి



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 21*

విశ్వహిందూపరిషత్ ఆధ్వర యంలో బుదవారం ధర్మ ప్రచార జిల్లా ఉపాధ్యక్షులు జంగా వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావుల ఆధ్వర యంలో గో రక్షణ చట్టాన్ని అమలుచేయాలని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. ప్రతి దేవాలయంలో గో శాలలను ఏర్పాటుచేసి గోవులను పెంచుకునే విధంగా ఆలయ కమిటిలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉత్సవంలో గోపూజ విధిగి నిర్వహించ టంతో పాటు సంక్రాంతి, మహాశివ రాత్రి, కృష్ణాష్టమి పర్వదినాల్లో సామూహిక గోపూజ నిర్వహించాలన్నారు. గోరక్షణకు అనేక చట్టాలు అమలులో ఉన్నా వాటిని అమలుచేయడంలో అధికారులు శ్రద్ధ చూపించాలని కోరారు.

## కారేపల్లి క్రాస్‌రోడ్‌లో లైబ్రరీ ఏర్పాటుకు పరిశీలన

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 21*

కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని పాఠశాలలో లైబ్రరీ ఏరా ్పటుచేసేందుకు వీలుగా బుదవారం ఎంపిడివో చంద్రశేఖర్, మాజీ ఆత్మకమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణలు పరిశీలించారు. ఎంపిడివో మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ 2లక్షల వ్యయంతో నూతన లైబ్రరీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పాఠశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం కోసం ఐటిడిఎ పీవోకు ప్రతిపాదనలు పంపామన్నారు పరిసర గ్రామ ప్రజలకు పుస్తకపఠనం అందుబాటులో ఉండేందుకే గ్రంధాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు మాణిక్యారం, చీమలపాడులోకూడా లైబ్రరరీలను ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో షేక్ మీరా, కృష్ణమూర్తి, నారాయణ, పుచ్చకాయల శ్రీనివాసరావు, వెంకన్న, సూరపరెడి రవీందర్‌రెడ్డి నందిగామ నాగాచారి, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉపాద్యాయులు, రమేష్, నోబుల , షేక్ హుస్సేన్ పాల్గొన్నారు

# ఆది నుంచి అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

## నీలాద్రీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

*పెనుబల్లి, జూన్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ఆది నుంచి అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ, లౌకక స్ఫూర్తిని ప్రదర్శిస్తుందని, భిన్నత్వంలో ఏకత్వమే ఈ దేశానికి బలం అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనిస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల



సందర్భంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నీలాద్రీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర



వెంకట వీరయ్యకి పూర్ణకుంభంతో, మేళతాళాలతో ఆలయ కమిటి సభ్యులు, మండల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ వేద పండితుల మంత్రోచ్ఛరణలతో స్వామివారి ఆశీర్వాదం తీసుకుని దశాబ్ది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు అన్ని మతాలకు ప్రాధాన్యమిస్తూ, పండుగలకు ప్రత్యేక కానుకలు, ధూప దీప నైవేద్యాలకు నిధులు, అర్చకులకు వేతనాలు, అన్ని మతాల పండుగలకు కానుకలు ఇస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, నీలాద్రీశ్వర ఆలయ కమిటి అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, జట్పీటిసి చెక్కిలాల మోహనరావు, ఎంపిపి లక్కినేని అలేఖ వినీల్, సొసైటీ అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, చెక్కిలాల లక్ష్మణరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, లగడపాటి శ్రీను, గోదా చెన్నారావు, యడ్ల సుబ్బారావు, చీకటి అజిత్, కొడిమెల అప్పారావు,



భద్రారెడ్డి, తన్నీరు కృష్ణయ్య, క్షత్రియ నాయక్, తూము శ్రీను, లక్ష్మణరావు, కోమటి ప్రసాద్, ఈవో వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోరుకొండిలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర

*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో బుధవారం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జోడో యాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, గడపగడపకు కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన ఛార్జ్‌షీట్‌ను ప్రజలకు అందిస్తూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత ఆర్టీసి ప్రయాణం, ఆడబిడ్డలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు ఋణమాఫీ, రెండు లక్షల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,



18 ఏళ్ళు పైబడిన విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికి ఫీజు రీయంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల సహాయం, నిరుపేదలకు ప్రతి ఏడాది రూ. 12 వేలు అకౌంట్లో జమ, ఇద్దరు వృద్ధులు ఉంటే రూ. 5 వేల పెన్షన్ తదితర పథకాలన్ని అమల్లోకి వస్తాయని ఈ సందర్భంగా ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెన్నాల వెంకటేశ్వరరావు, వైస్ సర్పంచ్ ఇంటి పుష్పారావు, ఖమ్మంపాటి రామారావు, సత్యనారాయణ, నరసింహారావు, కృష్ణారావు, కృష్ణారెడ్డి, కేసరి శ్రీనివాస్‌రెడ్డి, తోట జనార్ధన్, బొడ్డు కృష్ణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్వో శ్రీనివాసరావుని పరామర్శించిన కల్లూరు ప్రెస్ క్లబ్

*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*



కల్లూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు మాతృమూర్తి శీలం సరస్వతి ఆకస్మికంగా మృతిచెందిన విషయం పాఠకులకు విధితమే. మంగళవారం కల్లూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వేము రాంబాబు, బలరాం, వర్మారావు, కాకిత రామారావు, వినుకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*కల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త*



కల్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం గం. 2.00ల నుండి జరుగుతుందని ఎంపిడిఓ బి. రవికుమార్ తెలిపారు. మండలంలోని పలు శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని కోరారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్లు ఈ సమావేశంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపిడిఓ తెలిపారు.

## నిజాయితీని చాటుకున్న సత్తుపల్లి డిపో కండక్టర్



*సత్తుపల్లి, జూన్ 21,ప్రభాతవార్త:*

సత్తుపల్లి ఆర్టీసి డిపోకు చెందిన ఆర్డినరీ బస్సులో ఓ ప్రయాణికుడు రూ. 25 వేలు నగదు ఉన్న పర్సును బస్సులో మరిచిపోగా అట్టి నగదును కండక్టర్ టీవి. రావు ఎంతో నిజాయితీగా సమాచారం అందించి బాధితుడికి ఆర్టీసీ సమక్షంలో అందించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. బుధవారం అశ్వారావుపేట నుండి సత్తుపల్లికి వస్తున్న సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్డినరీ ఏపి 20 జెడ్ 1664 నెంబర్‌గల బస్సులో ప్రయాణిస్తున్న అశ్వారావుపేట మండలం, గాండ్లగూడెంకు చెందిన ధరావత్ బాలాజీ అశ్వారావుపేలో బస్సు ఎక్కారు. ప్రక్కనే ఎక్స్‌ప్రెస్ బస్ రావడంతో బస్సు దిగి ఎక్స్‌ప్రెస్ బస్ ఎక్కారు. హడావిడిలో తన పర్స్ పోగొట్టుకున్న విషయం గుర్తొచ్చి వెంటనే కంట్రోలర్ సునితకు సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే ఆర్డినరీలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ టివి. రావు ఇ 827035 పరిశీలించగా,, రూ. 25 వేలు ఉన్న పర్సు పనిపించింది. వెంటనే బాధితులకు సమాచారం అందించి సత్తుపల్లి డిపోలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ రవి టిఐ 3 రామ్ కుమార్, ఏడిసి జీవీలు సమక్షంలో నగదు రూ. 25 వేలుగల పర్సును బాధితుడు బాలాజీకి అందజేయడం జరిగింది. ఎంతో నిజాయితీగా నగదును అప్పగించిన కండక్టర్ టివీ రావుకు, డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి, ఆర్టీసి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## విద్యుత్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తెలగారం, అంబేద్కర్ నగర్ గ్రామాల్లో విద్యుత్ లోక్ అదాలత్‌లు నిర్వహించారు. సర్పంచ్‌లు తేళ్ళూరి కృష్ణయ్య, జొన్నల గడ్డ కిరణ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ జేఏఓ భాను, శ్రీనివాసాచారి, ఏడి ఎస్‌కె. ఖాదర్‌బాబా, డిఈ రాములు, ఎఈ రాజేష్ హాజరయ్యారు. దళితుల కుటుంబాలు వంద యూనిట్ల వరకు సబ్సిడి ఉంటుందని, దానికి సంబంధించి కుల ధృవీకరణ పత్రాన్ని తమకు అందజేయాలని కోరారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సతీష్, లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన అధికారులు



*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*

తల్లాడలో అంబేద్కర్ విగ్రహ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తహశీల్దార్ గంటా శ్రీలత, ఎంపిడిఓ బి రవీంద్రారెడ్డి ప్రారంభించారు. అన్నదానం ఏర్పాటు చేయటం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమానికి రూ. 10 వేలను ఎంఇఓ ఎన్. దామోదరప్రసాద్ ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. కమిటి చైర్మన్ మోదుగు ఆశీర్వాదం, తల్లాడ పంచాయితీ కార్యదర్శి సువర్ణ ఉమ, జివిఆర్, బోనాసి శ్రీను, కాంపల్లి రాము, తేళ్ళూరి చిన్నఏసు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, కోడూరి వీర కృష్ణ, గొడ్ల వెంకట రత్నం, మేడి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సిపిఎం కార్యదర్శి అయినాలకి మాతృవియోగం

*తల్లాడ, జూన్ 21, ప్రభాతవార్త*



తల్లాడ మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాతృమూర్తి అయినాల జ్ఞానాంబ (70) మృతిచెందారు. ఉదయం వరకు కుటుంబ సభ్యులతో గడిపిన ఆమె ఒక్కసారే గుండెపోటు రావడంతో ఆమె కుప్పకూలిపోయారు. ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు. గ్రామంలో ఎంతో సౌమ్యంగా ఉండే జ్ఞానాంబ మరణ వార్త తెలియగానే వందలాది మంది తరలివచ్చి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

**జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నివాళులు...**

జ్ఞానాంబ మరణ వార్త తెలియగానే సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, తాతా భాస్కర్‌రావు తదితరులు మృతదేహంపై ఎర్రజెండా కప్పి రెడ్ సెల్యూట్ చేశారు. వీరి వెంట శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్సయ్య, చల్లా నాగేశ్వరరావు, పులి కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ తదితరులున్నారు.

**మట్టా రాగమయి దయానంద్ నివాళులు...**

జ్ఞానాంబ మరణ వార్త తెలియగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ సతీమణి రాగమయి దయానంద్ జ్ఞానాంబ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీరి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, వడ్డే రామారావు, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, కలకొడిమ సర్పంచ్ దాసూరావు, కటికి కిరణ్, మాజీ ఎంపిపి సరికొండ పద్మావతి, అప్పలరాజు, ఎర్రి కృష్ణారావు, పొన్నం కృష్ణయ్య తదితరులున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి



కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:
18 సంవత్సరాలు నిండిన వయోజనులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ బుధవారం కోరారు. ఈ మేరకు పంచాయితీలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. 2005 అక్టోబర్‌కు ముందు పుట్టినవారు, కొత్త ఓటర్ కోసం పంచాయితీ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు

గార్ల, జూన్21 ప్రభాతవార్త:
తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మండల పరిధి మర్రిగూడెం సమీపంలోని భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణ అధికారిణి నందనం కవిత దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయకమిటి ఛైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సర్పంచ్ భూక్య బుజ్జి, లతో కలిసి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేకపూజలతో పాటు పలు దైవకార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సర్పంచ్ భూక్య బుజ్జి, ఎస్పై బాణోత్ వెంకన్న, ఆలయ అర్చకులు రామాయణం మధుస్వామి, సిబ్బంది, భక్తులు, తదితరులున్నారు.

## నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై రైతులకు అందించాలి

గార్ల, జూన్21 ప్రభాతవార్త:
వానాకాలం సమీపించినందున రైతాంగానికి కల్తిలేని అన్నిరకాల నాణ్యమైన విత్తనాలను, ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం సబ్సిడీపై అందించి ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్రకార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్రకోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికి ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచి ఉచితంగా సరఫరా చేయాలని కాని ప్రభుత్వం, వ్యవసాయశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. మార్కెట్లో కల్తివిత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించకుండా తగుచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణాలు మాఫిచేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడంలో కాలయాపన చేస్తుందని, ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన రుణాలను వెంటనే మాఫి చేసి కొత్తరుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సాగుచేసుకుంటున్న పోడురైతులందరికి పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై ఈనెల21 నుండి 26వరకు మండల కేంద్రాలలో నిర్వహించే నరసన ప్రదర్శన, తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాల అందజేత కార్యక్రమాల్లో రైతులందరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు యాస వెంకటనారాయణ టేకుమట్ల సమ్మన్న, చింత వెంకన్న, తోకల వెంకన్న, మట్టపల్లి వీరభద్రం, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## ఆచార్య జయశంకర్ సార్ ఆశయాల బాటలో నడవాలి

గార్ల, జూన్21 ప్రభాతవార్త:
తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆరు దశాబ్దాల పాటు స్వరాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి సాధనకోసం పోరాడిన ఉద్యమశిఖరం, తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ ఆశయాల బాటలో యువత నడవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సొసైటి వైస్‌ఛైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్ సూచించారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలోని జయశంకర్ సార్ కాంస్య విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ వనరులు మనకే దక్కాలని, భావజాల వ్యాప్తిని వ్యాప్తింపజేయడం కోసం స్వరాష్ట్ర సాధనకోసం నాలుగుకోట్ల ప్రజలను ఏకతాటిపై నడిపించిన మహోన్నతుడన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

## నేడు ప్రజా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణను పురస్కరించుకొని కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10:30గంటలకు ప్రత్యేక సర్వసభ్య సమావేశంను ఎంపిపి బానోత్ సునీత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సమావేశంకు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో నిధులు దుర్వినియోగం

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు దుర్వినియోగంకు పాల్పడిందని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి బుధవారం ఆరోపించారు. ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఏఐసీసీ ఇన్‌చార్జీ మానిక్‌రావ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన రాజకీయాల వ్యవహారాల కమిటీ (పీఏసీ)లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, డీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ఆదేశానుసారం బుధవారం ఉదయం 10గంటలకు ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టిబొమ్మను రావణాసురుడిగాలాగా తయారు చేసి 10తలలు ఏర్పాటు చేసి తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి భారీ ప్రదర్శన తీసి దగ్ధం చేయాలని అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో పార్టీ నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు, దళిత కుటుంబాలకు 3ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, ముస్లీంలను 12శాతం రిజర్వేషన్లు, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపిస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

## రామాలయం రోడ్డులో పైపులైన్‌కు మరమ్మత్తులు

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో రామాలయం రోడ్డులో పైపులైన్ కు బుధవారం మరమ్మతులు నిర్వహించారు. వేసవిలో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా మరమ్మత్తులు నిర్వహించడంతో సమస్య పరిష్కారం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ



కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మన ఊరు - మన బడి పథకంలో భాగంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ బానోత్ సునీత లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బల్లాలను పరిశీలించారు. విద్యార్థులకు రాగిజావని పంపిణీ చేశారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కోట రవికుమార్, ఎంపీవో జీవీఎస్, ఎంఇవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, హైస్కూల్ హెచ్ఎం లు ఎం.ఉమాశంకర్, జి.రాంబాబు, పిఎస్ హెచ్ఎం లు రేవతి, ఎం.రత్నకిరణ్, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రాయల లక్ష్మయ్య, బానోత్ రాందాస్ నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, కాంట్రాక్టర్ వేల్పుల విజయ్ ు పాల్గొన్నారు.




## ఆలయ దారి అక్రమణ పై కలెక్టర్‌ను కలిసిన మండల ప్రజలు



ముదిగొండ, జూన్ 21, ప్రభాతవార్త :
ముదిగొండ స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం గుట్ట గురించి తెలంగాణ రాష్ట్ర కాకతీయ రాజులు ముదిగొండ చాళుక్యుల కాలంనాటి చరిత్ర గల గుట్ట దేవస్థానం పరిధిలో గల భూమిలో జరుగుతున్న అక్రమ మట్టి తోలకాల గురించి ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ దృష్టికి తీసుకెళ్ళిన గ్రామస్తులు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మురళి, రొంపిచర్ల యజ్ఞేష్, కొమ్మూరి స్వాతి, రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్స్, కొమ్ము నర్సింహారావు, కమర్తపు వెంకటేశ్వర్లు, వెంపటి రమేష్, మామిళ్లపల్లి నరేష్‌లు కలిసి వినతిపత్రం కలెక్టర్‌కి అందించారు.

## ఆరోగ్యంగా జీవించడానికి యోగా దోహదం

కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :



ఆరోగ్యంగా జీవించడానికి యోగా ప్రజలకు ముఖ్యంగా రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అదనపు వైద్యాధికారిణి జి. శిరీష అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఫ్‌డీహెచ్ఎస్ ఫార్మాసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు దీర్ఘకాలిక రోగులకు, స్వల్ప రుగ్మతలతోబాధపడుతున్న వారికి అనులోమ, విలోమ ప్రాణాయామం, కొన్ని రకాల వ్యాయామాలు చేసి చూపించారు. యోగా చేసిన అనంతరం డాక్టర్ శిరీష మాట్లాడుతూ యోగా, ప్రాణాయామం ద్వారా దీర్ఘకాలిక రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ పుష్పలత, డిపిఎం బి.కృష్ణ, సూపర్‌వైజర్ ఎం.రాజు, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయంలో పూజలు



కామేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కొత్త లింగాల ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, జాస్తిపల్లి ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, జాస్తిపల్లి ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, భక్తులు అచ్చుతరావులను ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్

**-మంత్రి పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరం దంసలాపురం సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి మంత్రి పువ్వాడ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాలు కల అని, సిఎం కేసీఆర్ ఆ కలను నిజం చేసి చూపించారని ప్రశంసించారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, ప్రొఫెసర్‌గా, కెసిఆర్‌కి ఆప్తుడుగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, రాష్ట్రం ఎందుకు అవసరమో అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని ఏకతాటిపైకి నడిపించిన ఉద్యమకారుడు జయశంకర్ అని అభివర్ణించారు. నాలుగు దశాబ్దాలు ఉద్యమాన్ని సజీవంగా ఉంచడంలో గొప్ప పాత్ర పోషించారన్నారు. వారి చిరకాల స్వప్నాన్ని నేడు కేసీఆర్ ఆచరణలో చూపారని, వారి ఆశయాలను సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ వీపీ గౌతమ్, కార్పొరేటర్లు మెడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, మందడపు లక్ష్మి మనోహర్, మక్బూల్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు పగడాల నాగరాజ్, షకీన, కణతాల నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం కేసీఆర్ ఆశయం

**-గృహలక్ష్మి పథకం పేదలకు అందిస్తున్న వరం లాంటిది**

**-కేసీఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకం**

**-ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు**

**-కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
పేదల సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన ఆశయమని రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గృహలక్ష్మి పథకం అందుకు సంబంధించిన గైడ్ లైన్స్ జీఓ విడుదల చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గృహ లక్ష్మి పథకం కేసీఆర్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం లాంటిదన్నారు. కేసీఆర్ మానస పుత్రిక గృహ లక్ష్మి పథకమని పేర్కొన్నారు. సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు 3 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల ఇండ్లు చొప్పున మొత్తం 4 లక్షల ఇండ్లు నిర్మాణానికి రూ.7,350 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 4లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. నిత్యం పేదల సంక్షేమం కోసమే ఆలోచించే మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పేదల పక్షాన మంత్రి తన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# కలెక్టర్‌కు జాయినింగ్ రిపోర్టును అందజేసిన డీటీ

**కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:**
విధి నిర్వహణలో హత్యగావించబడ్డ ఫారెస్టు రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు భార్య బండి భాగ్యలక్ష్మికి నాయబ్ తహసీల్దార్‌గా రాష్ట్ర ప్రభుత్వం పదవీ ఉత్తర్వులను జారీ చేసినట్లు కలెక్టర్ అందజేశారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో నియామకపు ఉత్తర్వులు పొందిన భాగ్య లక్ష్మి జాయినింగ్ రిపోర్టును జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు భార్యకు గ్రూప్ 2 సర్వీసెస్ కింద నాయబ్ తహసీల్దార్ కారుణ్య నియామకపు ప్రాతిపదికన జిల్లా జోన్ 4లో రోస్టర్ పాయింట్ నంబర్ 14 సంబంధిత నిబంధనల సడలింపులో డైరెక్టు రిక్రూట్‌మెంట్ కోటా కింద ప్రత్యేక కేసుగా పరిగణించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినట్లు చెప్పారు.

# అమరుల సంస్మరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, జూన్ 21 - ప్రభాతవార్త:**
22వ తేదీన నిర్వహించనున్న అమరుల సంస్మ రణ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. ఈ సందర్భంగా ఐడీవోసీలోని కలెక్టర్ ఛాంబర్‌లో పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యా, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. అమ రవీరుల సంస్మరణ కార్యక్రమం ఊరూరా గ్రామ పంచాయతీల్లో ఉదయం 11 గంటలకు సమావేశమై అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించాలన్నారు. తదుపరి అమరుల సంస్మరణ తీర్మానం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించాలన్నారు. నిర్ణీత ఫార్మాట్‌లలో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమా వేశంలో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి వారి త్యాగాలను గురించి ప్రస్తు తించాలని అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎ మ్మెల్యేలు ఉదయం అమరవీరుల స్థూపాల వద్ద శ్ర ద్ధాంజలి ఘటించాలని చెప్పారు. ఈ సమా వేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమా కాంత్, డీఈవో సోమ శేఖరశర్మ, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు రఘు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# 'వీరబాబు'పై కేసు నమోదు

**- మైనార్టీ సొసైటీపై కలెక్టర్ కొరడా**

**- రూ.18.50 లక్షలు రికవరీ చేయాలని ఆదేశం**

**పాల్వంచ క్రైం, జూన్ 21 - ప్రభాతవార్త:**
జిల్లాలోని మైనార్టీ గురుకుల కాలేజీల్లో ఉద్యోగాల పేరుతో దండుకుంటున్న పర్‌ఫెక్ట్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీపై కలెక్టర్ కొరడా ఝులిపించారు. తెలంగాణ మైనార్టీ ఎడ్యుకేషన్ సొసైటీ అశ్వారావుపేట గురుకులం ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏజెన్సీ నిర్వాహకుడు గొర్ల వీరబాబును బ్లాక్ లిస్టులో పెట్టి అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మైనార్టీ గురుకులాల సెక్రటరీ ఈ ఏడాది మార్చిలో ఆదేశాలు జారీ చేశారు. అయినా జిల్లా అధికారులు బేఖాతరు చేశారు. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కేసును నీరుకార్చే యోచనలో జిల్లా అధికారులు వ్యవహరిస్తున్నారని అప్పట్లో ఆరోపణలు వెలువడ్డాయి. ఎట్టకేలకు కలెక్టర్ స్పందించారు. పర్‌ఫెక్ట్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక సమర్పించాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వరరావును నియమించారు. ఆయ పూర్తిస్థాయి విచారణ చేసి ఆధారాలతో కలెక్టర్‌కు సోమవారం నివేదిక సమర్పించారు. దీంతో కలెక్టర్ వెంటనే అవుట్ సోర్సింగ్ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి విజేతకు, అతని అక్రమాలపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావును ఆదేశించారు. ఉద్యోగాల పేరుతో 9 మంది వద్ద రూ.18.50 లక్షలు వసూలు చేసినందున గొర్ల వీరబాబు నుంచి రికవరీ చేయాలని బూర్గంపాడు తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా అక్రమాలకు పాల్పడిన అవుట్ సోర్సింగ్ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టి అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, తక్షణమే కొత్త ఏజెన్సీని నియామకం చేసి ఉద్యోగుల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.





